# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


# అంగరంగ వైభవంగా హత్యరాల కామాక్షి త్రేతేశ్వరస్వామి కళ్యాణం



**-పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, సమర్పించిన టిడిపి నేతలు గన్నేసుబ్బనరసయ్య నాయుడు, గొల్లపూటీ శివనారాయణ చౌదరి**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ హత్యరాల కామాక్షి త్రేతేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా గౌరవ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు ఆధ్వర్యంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు కుటుంబ సమేతంగా అన్నమయ్య జిల్లా కాకతీయ సేవాసమితి అధ్యక్షులు గొల్లపూటి శివనారాయణ చౌదరి స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల మిగతా 2లో

# తలకోనలో ఫారెస్ట్ అధికారుల నిలువు దోపిడి






**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు 30 కిలోమీటర్ల దూరంలోని ఎరావారి పాలెం మండలం నెరబైలు పంచాయతీ పరిధిలోని తలకోనలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం వేలాది భక్తులు వచ్చి భక్తితో దేవుని దర్శించుకుని పూజలు మొక్కులను తీర్చుకొని వెళ్తుంటారు. ఆలయానికి తూర్పు భాగంలో మూడు కిలోమీటర్ల దూరంలో తిరుమల గిరుల నుండి ఎత్తైన కొండల నుండి నీళ్లు పడుతుంటాయి. భక్తులు జలపాతం దృశ్యాలను చూచుటకు ఆ నీటిలో స్నానం చేయుటకు పోతుంటారు. అయితే జలపాతం దగ్గరికి వెళ్లడానికి ఫారెస్ట్ అధికారులు ఒక్కొక్క వ్యక్తి నుండి 30 రూపాయలు వసూలు చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారు. గతంలో ఈ వసూళ్ల పద్ధతి లేదు. దీనికి తోడు సిద్దేశ్వర స్వామిని దర్శించుకొనుటకు అతి శీఘ్ర దర్శనానికి వంద రూపాయలు శీఘ్ర దర్శనానికి 50 రూపాయలు వరపడడానికి 100 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఆలయం ఎదుటగా ఉన్న కోనేరులో మొత్తం మురికి నీరే ఉన్నాయి. మహిళలు మిగతా 2లో

# భక్తుల కొంగుబంగారం అనంతపురం గంగమ్మ తల్లి





**-సంతానం లేని వారికి సంతానభాగ్యం**

**-జాతర చేరుకోవడానికి అన్ని జిల్లాల నుండి బస్సు సౌకర్యం**

**-బ్రిటిష్ కాలం నుండి గంగమ్మ తల్లి కి గట్టి బందోబస్తు -1న నిండు తిరుణాల**

**-2న మైలు తిరుణాల -రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి రాక**

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** అమ్మలగన్న అమ్మ ఇంటి ఇల వేల్పు మాతల్లి కరుణించమ్మా బిడ్డలను కరుణించి కాపాడమ్మా.వర పడిన వారి ఐదవ వడి నింపమ్మా తల్లి అంటూ చేసుకుంటూ గంగమ్మ తల్లికి భక్తులు అమ్మ వారికి మహాశివరాత్రి పర్వదినాల పురస్కరించుకొని ప్రతి ఏడాది లక్కిరెడ్డిపల్లి మండలం అనం తపురం గ్రామం గొల్లపల్లిలో చెల్లు వంశీయుల ఇంటిలో కొలువై ఉన్న గంగమ్మ అమ్మవారు గంగమ్మ జాతర రాయ లసీమకే తల మాణికంగా పేర్కొనవచ్చు. కొన్ని వందల సంవత్సరాల చరిత్రకలిగిన గంగమ్మ జాతర రాయల సీమ జిల్లాల్లోని ప్రత్యేకతను సంతరించుకోవ డాన్ని నిదర్శనంగా చెప్పవచ్చు. బ్రిటిష్ హయాంలోని జాతరకు వేల సంఖ్యలో ప్రజలు వచ్చేవారు. దీనిని దృష్టిలో ఉంచుకొని అప్పట్లోనే భారీ బందోబస్తును ఏర్పాటుచేసి వారిని కడపలో పొందుపరిచారు. చారిత్రక నేపథ్యం లోనే గంగమ్మ జాతర ప్రసిద్ధి చెందింది. ప్రతి ఏడాది మహాశివరాత్రి పండగ ముగిసిన రోజునే జాతరను ఘనంగా నిర్వహిస్తుంటారు. జాతరజిల్లా నుండి కాకుండా రాయలసీమలో జిల్లాలోని అనంతపురం, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు ఇతర జిల్లాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులకు విచ్చే స్తుంటారు. మండల పరిధిలోని చౌటపల్లి గ్రామం గొల్లపల్లి కొలువైన గంగమ్మ గ్రామం పుట్టినిల్లుగా పూర్వీకులు చెప్తుంటారు. అదే రోజు రాత్రి కుర్నూతల గంగమ్మను ఊ రేగింపుగా పది కిలోమీటర్ల దూరంలో అనంతపురం గ్రామంలోని ఆలయానికి తీసుకువస్తారు. గంగమ్మరాకతో అనంత పురం గ్రామంలో సంబరాలు మొదలవుతాయి. భక్తులు నిండు తిరుణాల రోజున రాత్రి తెల్లవారేవరకు ఆ మ్మవారికి పూరణలు చేస్తుంటారు. మరుసటి రోజున మైలు తిరుణాల ఉదయం జాతరలో మిగతా 2లో








**నూతన పార్కును పరిశీలించిన జడ్పీ సి.ఇ.ఓ**

2లో

**ఇంటిగ్రేటెడ్ సర్వ్యాట్స్ పాత్రపై ఆదిత్యలో వర్క్ షాప్**






# ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలేసి రెడ్ బుక్ పాలనపై దృష్టి

– రాజకీయ కక్షతోనే పోసాని కృష్ణమురళిపై కేసు – కూటమి పాలనపై వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఫైర్




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సినీ నటుడు,వైసీపీ మద్దతుదారుడు పోసాని కృష్ణమురళి అరెస్టుతో కూటమి ప్రభుత్వం హామీలు అమలు గాలికి వదిలేసి రెడ్ బుక్ రాజ్యాన్ని అమలు చేస్తోందని మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు గుప్పించారు. గురువారం స్థానిక వైయ స్సార్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ వైసీపీ మద్దతుదారులపై అన్యాయంగా కేసులు పెడుతూ వేధిస్తోందని మండిపడ్డారు.సీఎం చంద్రబాబునాయుడు ఒక నియంతలా వ్యవహ రిస్తున్నారని, ఇలాంటి అప్రజాస్వామిక చర్యలు ఎల్లకాలం కొనసాగవని ధ్వజమెత్తారు. పోసాని అరెస్టుతో ప్రభుత్వం అరాచకం తీవ్రస్థాయికి చేరినట్లయిందని దుయ్య బట్టారు. సుప్రీంకోర్టు వద్దని చెప్పినా అసంబద్ధమైన సెక్షన్లతో కేసులు పెట్టి వేదిస్తున్నారని అందుకు పోసాని కృష్ణమురళి అరెస్టు ఉదాహరణ అన్నారు. చట్టానికి వ్యతిరేకంగా నడుచుకోవద్దని పోలీసులను కోరుతున్నామన్నారు. అనారోగ్యంతో వున్న పోసాని కృష్ణమురళిని శివరాత్రి పండుగ రోజు అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడానికి ప్రయత్నం చేయాలని లేనిపక్షంలో ప్రజలే తిరగబడ తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యురాలు శారద రెడ్డి, మదనపల్లె నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మొహమ్మద్ యూనిస్, వైజయంతి,కొత్తపల్లి మహేష్ బాబు,మాజీ సైనికుడు చిపిల్లి మల్లికార్జున రెడ్డి,నాగమణి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అపర్ణ యువ నాయకులు గుండ్లూరు అమీన్ పీర్,యాసీన్,మూడవ వార్డ్ నూర్, అబ్దుల్లా,సాదిక్ జబీవుల్లాలు పాల్గొన్నారు.


# ఇన్స్పైరింగ్ మైండ్స్ అండ్ సైంటిఫిక్ టెంపర్ అంశంపై అవగాహన




**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల కోసం ఇన్స్పైరింగ్ మైండ్స్ అండ్ సైంటిఫిక్ టెంపర్ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెవివి ఫౌండర్ డాక్టర్ బ్రహ్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ అర్థము లేని చిక్కు ముడులు విప్పి ప్రజలకు సుఖమైన జీవితాన్ని అందించేసైన్స్ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యార్థిని విద్యార్థులపై ఉందన్నారు. దేశాన్ని మూఢనమ్మకాలు పట్టిపీడిస్తున్నాయని బలులు చేతబడులు వంటి వ్యవహారాలు సమాజానికి మంచిది కాదన్నారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించే వారికి ప్రజలు దూరంగా ఉండాలని వీరి వల్ల సమాజ పురోగతి ఆగిపో తుందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీని వినాశానికి కాకుండా దేశ అభివృద్ధికి దోహదపడేలా ఉండాలని సూచించారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానమే దేశ ప్రగతికి సోపానం అని అభిప్రాయపడ్డారు. భారతదేశంలో మేదోసంపత్తికి కొదవలేదని శాస్త్రీయ దృక్పథం పరిశోధనాసక్తి వల్లనే నూతన ఆవిష్కరణలకు అవకాశం ఉందని వివరించారు. విద్యార్థి దశ నుండి వీటినిఅలవర్చుకునిసమాజంలో మూఢనమ్మకాలకు శాస్త్రీయ కార్యక్రమాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం కల్పించి వారి జీవన విధానంలో మార్పులు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెవివి సభ్యులు మానవాళి అభివృద్ధికి విజ్ఞానం వికాసం ఏ విధంగా దోహదపడుతుందో గేయ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం డాక్టర్ బ్రహ్మారెడ్డిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు.ఈకార్యక్రమంలోవివిధ విభాగాధి పతులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లిం సమాజానికి పొంచిఉన్న ముప్పు

– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు దాదాగాంధీ ఆగ్రహం – ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో జరిగిన వక్ఫ్ సవరణ బిల్లు వ్యతిరేక సభ సక్సెస్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లిం మైనార్టీల మనుగడకు ప్రమాదం పొంచి ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు దాదాగాంధీ పేర్కొన్నారు.గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గం సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ బిల్లు వ్యతిరేక సభ జరిగింది.ఈ సభకు కాంగ్రెస్ ప్రముఖులతో పాటు సిపిఐ,సిపిఎం నాయకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దాదా గాంధీ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ భావజాలాలతో పాలన సాగిస్తూ ముస్లిం సమాజాన్ని అణగదొక్కాలనే ఉద్దేశంతో ఇటువంటి విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. విభజించు పాలించు విధానంతో ప్రజలను మభ్యపెడు తున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో బిజెపి విధానాలను కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశ ప్రజలకు వివరించారన్నారు.వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్ర,దేశ స్థాయి ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ వక్ఫ్ అనేది ఒక స్వతంత్ర సంస్థ అని ఇందులో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడం సమంజసంకాదన్నారు.ముఖ్యంగాసవరణబిల్లులో భాగంగా వక్ఫ్ బోర్డులో ముస్లి మేతరులను నియ మించడం ముస్లిం మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా రాజ్యాంగ విరుద్ధమ న్నారు. ఈ అంశంపై బిజెపి వ్యతిరేకపార్టీలు,ముస్లింలుపోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లా బకాష్, సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్, ఎస్.ఎం.డి గౌస్, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే. బాషా, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ వలి,రామసముద్రం,నిమ్మనపల్లిమండలాల అధ్య క్షులు ఖాదర్ బాషా,ముబారక్ ఖాన్ సిపిఐ నాయ కులు కృష్ణప్ప, మురళి,సాంబశివ,సిపిఎంనాయ కులు శ్రీనివాసులు, హరినాథ్ శర్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీనా కుమారి ,ఈశ్వ రమ్మ,మహబూబ్ బాషా,మహమ్మద్ షరీఫ్,మహ మ్మద్ అలీ, ఇంతి యాజ్,శరత్‌కుమార్ రెడ్డి,ఖాసీం,భక్షు,సయ్యద్,సోను పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ డేని విజయవంతం చేయండి

జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాయచోటి డైట్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 28వ తేదీన జిల్లాస్థాయి జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లుజిల్లా విద్యాశాఖాధికారి సుబ్ర హ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. వికసిత్ భారత్ కోసం సైన్స్ మరియు ఆవిష్కరణలలో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత అను అంశంపై క్విజ్ సెమినార్ నిర్వహించి విజేతలకు బహు మతులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఎలిమెంటరీ స్థాయి (1–8 తరగతులు) విద్యార్థులకు సెకండరీ (9–10 తరగతులు) విద్యా ర్థులకు వేరువేరుగా ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల నుండి ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనేటట్లు సైన్స్ ఉపాధ్యాయులు మరియు ప్రధానోపా ధ్యాయులు చొరవ చూపాలన్నారు. అలాగే అన్ని పాఠశాలలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఒక వేడుకలాగా నిర్వహించాలని ఆయన ప్రధానోపాధ్యాయులకు సూచించారు.


# ఘనంగా చంద్ర శేఖర్ ఆజాద్ వర్థంతి



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం దళవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వతంత్ర సమర యోధుడు చంద్ర శేఖర్ ఆజాద్ వర్థంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.ఉపాధ్యాయులు, విద్యా ర్థులు ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుడు రమణ మాట్లాడుతూ పోరాటంతోనే స్వాతంత్రము సాధ్యమని నమ్మిన యోధుడు,మీసం మెలిపెట్టి బ్రిటిష్ వారిని గజ గజలాడించిన ధీరుడు ఆజాద్ అని,బ్రిటీష్ వారి బుల్లెట్‌కి చని పోవడం కూడా ఓటమిగా భావించి తన బుల్లెట్ తోనే కాల్చుకుని స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప దేశ భక్తుడైన వీరికి నివాళులు అర్పించడం మన భాద్యత అని పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా కామాక్షి సమేత నాగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**పెనగలూరు, మేజర్‌న్యూస్ :** పెనగలూరు మండలంలోని కోమంత రాజుపురం పంచాయతీలో ఉన్నటువంటి జెట్టివారిపల్లె గ్రామంలో వెలిసిన కామాక్షి సమేత నాగేశ్వర స్వామి వారి కల్యాణాన్ని ఫిబ్రవరి 26 మహా శివరాత్రి సందర్భంగా హనుమంతు నరసింహులు ధర్మపత్ని లక్ష్మీదేవి గార్లు అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని జరిపించి అన్న సంతర్పణ కార్యక్ర మాన్నిగావించారు.వారు మాట్లాడుతూ ఈ దేవస్థానం చోళ రాజులు కాలం నాటిదని13వశతాబ్దానికిసంబంధించిందనితెలియజేశారుఇటువంటి మహత్తరమైనదేవాలయంలోఈకళ్యాణకార్యక్రమంమా చేతుల మీదగా జరగడం మాకుఎంతోఆనందాన్నిస్తుందనిఅదృష్టంగాభావిస్తున్నామని తెలియజేశారు.



# అన్నదానం మహా పుణ్య కార్యం

గోపూజ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి



**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా పుణ్య కార్యమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నమండెం మండలం, దేవగుడిపల్లెలో శ్రీ శ్రీ శ్రీ మాలేపెద్దయ్యస్వామి తిరుణాల మహోత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భముగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దేవగుడిపల్లెలో శ్రీ శ్రీ శ్రీ మాలేపెద్దయ్య స్వామి తిరుణాల మహోత్సవం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సాంప్రదాయ బద్ధంగా గోపూజలు చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని మంత్రివర్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి





ప్రజలు విశేష సంఖ్యలో హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.రాయచోటి నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తల సహకారంతో అత్యంత ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. అన్నదాన కార్యక్రమంలో జిల్లా నలు మూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# పొదుపుతో ఆర్థిక సాధికారత

- పొదుపు చేసే వనిత సాధిస్తుంది ఘనత
- మహిళలు నెలసరి బడ్జెట్ ను ప్లాన్ చేసుకుని పొదుపు చేయండి
- ఆర్.బి.ఐ నేతృత్వంలో జిల్లాలో ఆర్థిక పొదుపు వారోత్సవాలు
- జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ పొదుపును అలవాటు చేసుకుని ఆర్థిక సాధికారత సాధించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. గురువారం రాయచోటి కలెక్టరేట్లో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్బిఐ వారి ఆర్థిక పొదుపు వారోత్సవాలు 2025 ప్రచార పోస్టర్లను జేసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ప్రతి సంవత్సరం ఒక్కొక్క అంశంతో ఫిబ్రవరి 24 నుంచి ప్రజల్లో అవగాహన కలిగే విధంగా ఆర్థిక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులోభాగంగా ఈ సంవత్సరం ఆర్థిక అక్షరాస్యత – మహిళల శ్రేయస్సు సమాజంలో మహిళల బహుముఖ పాత్రను పరిగణనలోకి తీసుకుని వారికి ఆర్థిక అక్షరాస్యతకు ప్రాధాన్యత ఇవ్వడం దీని



ముఖ్య ఉద్దేశ్యం అని చెప్పారు. పొదుపు చేసే వనిత సాధిస్తుంది ఘనత అనే నినాదంతో ఫిబ్రవరి 24 నుంచిజిల్లాలీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ క్రమంలో రిస్క్ డైవర్సి ఫికేషన్, బాధ్యతా యుతమైన రుణాలు తీసుకోవడం, మంచి క్రెడిట్ స్కోర్‌ను నిర్వహించడం గృహ బడ్జెట్‌వంటి అంశాలు గృహిణులు, శ్రామిక మహిళలు మహిళా వ్యవ స్థాపకులపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కల్పిస్తారన్నారు. ఈ మేరకు ప్రతి బ్యాంకులో ఆర్థిక పొదుపు గురించి బ్యాంకుకు వచ్చే ప్రజలకు, మహిళా లబ్ధిదారులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. అలాగే డబ్బులను అనవసరంగా ఖర్చులు పెట్టకుండా పొదుపు చేయడం, అవసరానికి మాత్రమే ఖర్చు చేయడం, డిజిటల్ చెల్లింపులు అలవాటు చేసుకోవడం, డిజిటల్ చెల్లింపుల సందర్భంగా మోసపోకుండా అప్రమత్తతతో వ్యవహరించడం తదితర అంశాలలో అవగాహన కల్పించడంతోపాటు పోటీలు నిర్వహిస్తారని చెప్పారు. వీటన్నిటిపై ప్రజలు, ముఖ్యంగా మహిళలు అవగాహన కల్పించుకుని ఆర్థిక సాధికారతను సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన రావు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు, సహాయ మేనేజర్ వన్నూరు భాష తదితరులు పాల్గొన్నారు.

## కామాక్షి త్రేతేశ్వర స్వామివారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించిన టిడిపి నేతలు



**రాజంపేట రూరల్,మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ హత్యరాల కామాక్షి త్రేతేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశానుసారం పార్టీ ముఖ్య నేతలతో కలిసి స్వామివారికి ముత్యాల తలంబ్రాలు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు సమర్పించారు. ఈ కార్యక్రమంలో హత్యరాల మాజీ చైర్మన్ పూల నరసిం హులు,కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి, మాజీ మండల అధ్యక్షులు కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, తెలుగు దేశం పార్టీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,జగదాభి పాండురాజు, ఎస్సీ సెల్ నాయకులు దాసరి కళాధర్, రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ జేఏసీ కన్వీనర్ షేక్ సిద్ధిక్, నంబూరు రాజశేఖర్ నాయుడు నాయుడు, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## బిఎస్పి రాష్ట్ర అధ్యక్ష పదవికి బందెల గౌతమ్ కుమార్ వన్నెతెస్తారు

– తన విద్యార్థి జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదగడం గర్వకారణం – విజయభారతి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు కితాబు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తన దగ్గర చదువుకొన్న విద్యార్థి మదనపల్లి నుండి బహుజన సమాజ్ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన బందెల గౌతమ్ కుమారను విజయభారతి విద్యా సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో విజయభారతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఉద్యమాలలో పట్టుసంపాదించుకొని తన దగ్గర చదువుకొని మదనపల్లి నుండి ఒక జాతీయ పార్టీకి



రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన బందెల గౌతమ్ కుమార్ ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు అన్యాయం జరిగితే వారికోసం నేనున్నానంటు ముందుకు వచ్చి పోరాటం చేసిన ఘనత గౌతంకే దక్కిందని గుర్తు చేశారు. కష్టపడితే విజయంవరిస్తుందనడానికిగౌతమ్ ఒక నిదర్శన మన్నారు. అనంతరం బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ తమ గురువు సేతు దగ్గర చదుకోవటం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. వారి దగ్గర నేచుకున్న క్రమశిక్షణ అందరినీ కలుపుకుపోయే గుణం ఈ స్థితికి తీసుకు వచ్చిందని గుర్తుచేశారు. విజయభారతి విద్యార్థులు బాగా చదువుకొనిఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తన గురువు ఎన్.సేతుకి బందెల గౌతమ్ కుమార్‌పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో విజయభారతి స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రైస్తవుల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తున్న సీఎం చంద్రబాబు

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన క్రైస్తవులు సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహం నందు క్రిస్టియన్ సెల్ క్రైస్తవ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు జిల్లా క్రిస్టియన్ టిడిపి సెల్ నాయకులు బోనాసి జాన్ బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు పుష్పగుచ్చం అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రైస్తవుల అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సబ్సిడీ రుణాలను అర్హులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. బోనాసి జాన్ బాబు మాట్లాడుతూ క్రైస్తవ సబ్సిడీ రుణాలు మంజూరుకు సంపూర్ణ సహాయ,సహకారాలు అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు,ఎంఎల్ఏ షాజహాన్ బాషాకు కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ సబ్సిడీ రుణాల ద్వారా ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. త్వరలోనే మదనపల్లిలో క్రైస్తవులకు సమాదుల తోటకు స్థలం ఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధు,మదనపల్లి టిడిపి క్రిస్టియన్ సెల్ ప్రెసిడెంట్ రాజేష్,పాస్టర్ దేవమణి, దివాకర్,పాలు సాంసంగ్, జీవరత్నం, వై.జీవ రాజు,ద్రాక్షావల్లి సిస్టర్ శోభ నిర్మల కృప,శాంతమ్మ, ప్రేమమ్మ, అలీసమ్మ,సుకన్య,శాంతి కుమారి,ప్రమీల రేచల్,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తేనేటి విందుకు హాజరైన చమర్తి



**వీరబల్లి,మేజర్‌న్యూస్ :** గురువారం వీరబల్లి మండలం సోమవారం పంచాయితీ వడ్డే పల్లెలో బుధవారం రాత్రి గంగమ్మ జాతర జరిగిన సందర్భంగా సోమవారం వడ్డేపల్లి కు చెందిన వేముల నాగేంద్ర. శ్రీనివాసులు ఆహ్వానం మేరకు విందుకు రాజంపేట అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వీరబల్లి టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు,మట్లి సర్పంచ్ నాగార్జున చారి, టిడిపి నాయకులు నాగసుబ్బయ్య నాయుడు, రమణ నాయుడు, వెంకటేష్ నాయుడు, సుబ్బయ్య, మాజీ సర్పంచ్ వెంకట రామరాజు,మల్లికార్జున,మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ,భాస్కర్ రాజు, సిద్దిరాజు, చాంద్ బాషా,సాయి, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## బోదేషావలి దర్గా అభివృద్ధికి 20 లక్షలు మంజూరు చేసిన నల్లారి

ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ముస్లిం మత పెద్దలు



**కేవి పల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం మదనపల్లి రోడ్డు మార్గంలోని బోదేషా వలి దర్గా అభివృద్ధికి తోడ్పాటు నిస్తూ పీలేరు పట్టణముస్లిం మైనారిటీలకు అండగా ఉంటూ దర్గా ఆవరణలో ప్లాట్ఫారం నిర్మించడానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గారికి ముస్లిం మత పెద్దలు ధన్యవాదాలు తెలిపారు. వచ్చేనెల 2న పవిత్రమైన రంజాన్ నెల పర్వదినం ప్రారంభం సందర్భంగా గురువారం దర్గా ఆవరణలో ఫ్లాట్ ఫామ్ నిర్మాణం జరుగుతున్న క్రమంలో ముస్లిం మైనార్టీలు మత పెద్దలు పనులు పరిశీలించారు. అనంతరం ముస్లిం మైనారిటీలు దర్గా ఆవరణలో కిషోర్ కుమార్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు ఆ అల్లా చల్లగా చూడాలని దువా ఇస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లెల రెడ్డి భాష, టిడిపి సీనియర్ నాయకులు జాఫర్, అల్లావుద్దీన్, మొహమ్మద్ పీర్, కేజిఎన్ రెడ్డి భాష రహమతుల్లా అమీర్, మహబూబ్ సాహెబ్, టిడిపి నాయకులు మౌలా, అతికా షఫీ ఉల్లా,చాంద్ బాషా, షౌఖత్, నౌలాక్, దర్గా కమిటీ సభ్యులు మహబూబ్ బాషా రియాజ్ రెడ్డి భాష బోదేషా, జాఫర్‌రెడ్డిభాషరఫీ తదితరులు ముస్లిం మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు

## క్రికెట్ విజేతలకు బహుమతులు అందించిన యల్లటూరు శివరామ రాజు




**రాజంపేట రూరల్,మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణం నందు గల ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు బండ్ల నాగరాజు , జగదీష్, మహేష్ ల ఆద్వర్యంలో రాజంపేట ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కు రెండవ బహుమతిని మరియు ప్రైజ్ మనీని రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ "యల్లటూరు శ్రీనివాసరాజు"ప్రకటించగాగురువారంచివరిరోజున జనసేన నాయకులు యల్లటూరు శివరామ రాజు గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రైజ్ మనీని అందించి క్రీడాకారులను అందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ , జనసేన పట్టణ నాయకులు మావిళ్ల రవి, పలుకూరి శంకర్, నీటిసంఘం అధ్యక్షుడు నారదాసు రామచంద్ర, మౌల రాజంపేట ఎన్డీఏ కూటమి తెలుగుదేశంపార్టీ నాయకులు , బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం

## ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీని అభినందించిన విశ్వబ్రాహ్మణుల రాష్ట్ర అధ్యక్షుడు

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానం రచించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి పనులను విశ్వబ్రాహ్మణుల రాష్ట్ర అధ్యక్షుడు రామస్వామి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి తో కలిసి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు . అభివృద్ధి పనులను చూసి ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ అభినందించారు . సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠానికి చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడను, నూతనంగా నిర్మించిన కళ్యాణకట్టను, భక్తుల సౌకర్యార్థం దృష్టిలో ఉంచుకొని కేవలం 50 రూపాయలతో డార్మెన్స్ , శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నందుకు భక్తులకు అనుగుణంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణమండపం ను శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పార్కు , క్యూలైన్ అన్నదాన ప్రసాదశాల, ఆలయ పరిసర ప్రాంతాలలో పోలేరమ్మ గుడి వద్ద ఐమాస్ లైట్లు ను ఆలయ ప్రాంగణంలోఫ్లోరింగ్, శ్రీ కనుమ పోలేరమ్మ గుడి లను అక్కడ ప్రహరీ గోడ, నీళ్లట్యాంకు, షాపింగ్ కాంప్లెక్స్, గుడి వద్ద ఆర్చి, పోలేరమ్మ గుడి ఇరువైపులా రేకుల షెడ్డు, గెస్ట్ హౌస్, ఫ్లోరింగ్, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వెనుక భాగాన ఉన్న మురికి కాలువను పరిశీలించారు. గతంలో కన్నా ఇప్పుడు చాలా అభివృద్ధి పనులు జరిగాయని అలాగే దేవస్థానం గతంలో కన్నా ఇప్పుడు ఇంకా ఆదాయం పెంచారని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీని



అభినందించారు. నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. దేవస్థానం అభివృద్ధి పనులకు నా వంతు సహాయం చేస్తానని ఆయన అన్నారు . గతంలో అలాగే గుడి వద్ద ఇరుగ్గా షాపులు ఉన్నాయి . ఇప్పుడు వెడల్పుగా రథం వెళ్ళుటకు చాలా వీలుగా ఉందన్నారు. అలాగే దేవస్థానం సిబ్బందికి జీతాలు పెంచడం హర్షనేయమన్నారు , దేవస్థానం ఆస్తుల వివరాలను (ప్రాపర్టీ ) 43 రిజిస్టర్ ప్రకారం చేయడం అభినందనీయమన్నారు. దేవస్థానం జగద్గురు శ్రీమద్వి విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామిని, శ్రీ మాత కనుమ పోలేరమ్మను దర్శించుకున్నారు. వీరికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం యాజమాన్యం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అభివృద్ధి పనుల పైన సంతృప్తి వ్యక్తం చేశారు . ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీని అభినందించారు. ఆయన వెంట దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఉన్నారు.

# రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

## మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా



కడప, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూని అయిందని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాష అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యం నడుస్తోందని విమర్శించారు. గురువారం అంజద్ బాషా ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. వైసిపి నేత సినీ నిర్మాత దర్శకుడు నటుడు పోసాని కృష్ణ మురళి అరెస్టును ఆయన ఖండించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై చేస్తున్న విమర్శలను కూటమి ప్రభుత్వం తట్టుకోలేక పోతుందని, అందుకే పోసాని అరెస్టు చేశారన్నారు. పోలేసులు ప్రజల రక్షణకు కాక రాజకీయ కక్షలకు వాడు కుంటున్నారని ఆరోపించారు. పోసానిని అరెస్టు చేస్తూ ఇచ్చిన నోటీసులో మరుసటి రోజు తారీకు వేసి ఉండడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు ఇలాంటి వింత అరెస్టులు కూటమి ప్రభుత్వంలోని సాధ్యమవుతాయని అంజాద్ బాష విమర్శించారు. ఎన్నికలలో వచ్చిన హామీలను అమలు చేయకుండా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన కక్ష సాధింపు చర్యలు అమలు చేస్తున్నారు.

# గ్రామాభివృద్ధికి సహకరించాలి - గ్రామ పెద్దలు





చెన్నూరు, మేజర్‌న్యూస్: గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని హిందూ ఐక్యవేదిక సభ్యులు,గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గురువారం చెన్నూరులోని పార్కు ఆవరణంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ అందరం కలిసి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు సహకరిద్దామని, రస్తాలలోకి ఆక్రమణలు చేపట్టకుండా అభివృద్ధికి సహకరించాలన్నారు. ప్రధాన రస్తాలలో ఆక్రమణల తొలగింపు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్నో ఏళ్లుగా నాటి ట్రంకు రోడ్డు అప్పటి టిడిపి ఇంచార్జి పుత్తా నరసింహారెడ్డి చొరవతో ఆర్ అండ్ బి రోడ్డుగా వెడల్పు చేయటం జరిగిందన్నారు. దీంతో చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధి నుండి కొండపేట బ్రిడ్జి వరకు ఇరువైపులా జరిగిన ఆక్రమణల వల్ల తరచూ ప్రమాదాలు జరిగిన సంఘటనలు లేకపోలేదన్నారు. ఆక్రమణలతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ముఖ్యంగా మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. చెన్నూరులోని ఆర్ అండ్ బి రోడ్డుకే కాక పంచాయతీలోని పలుచోట్ల ఇదే పరిస్థితి ఉందన్నారు. అంతేగాక ఆక్రమణల తొలగించే అధికారం గ్రామ పంచాయతీకి ఉన్నాయని, అయితే ఇంతవరకు పంచాయతీ సిబ్బంది ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. నిర్మాణాలు చేపట్టాలన్న పంచాయతీ అనుమతి తప్పనిసరి అని అలాంటి పరిస్థితుల్లో ఖిల్లా మసీదులో జరిగే నిర్మాణాలపై పంచాయతీ సిబ్బంది మౌనంగా ఉంటే ఎలా అని వారు ప్రశ్నించారు. 1991 చట్టం ప్రకారం ప్రార్థన మందిరాలలో ఎలాంటి వాణిజ్యపరమైన నిర్మాణాలు చేపట్టకూడదని చట్టం ఉన్న మసీదులో నిర్మాణాలు జరుగుతుంటే కల్లప్పగించి చూస్తున్నారే తప్ప వాటిని ఆపలేకపోయారని వారు ప్రశ్నించారు. ఎక్కడపడితే అక్కడ కట్టడాలకు పునాదులు తీస్తున్నారని,అడ్డుకోకపోవడంలో ఉన్న ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు స్పందించకపోతే భవిష్యత్తులో మేజర్ గ్రామపంచాయతీ అయిన చెన్నూరు ఇరుకు రోడ్లగా ఆక్రమణలకు నిలయంగా మారుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముదిరెడ్డి శివరామిరెడ్డి,జి.ఎన్ భాస్కర్ రెడ్డి,కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి,ఆకుల ప్రసాద్ బాబు,ముదిరెడ్డి సుబ్బారెడ్డి, హరి,గుమ్మల్ల మధుసూదన్ రెడ్డి,అల్లి శ్రీరామమూర్తి,భోకుల కిట్టు,శ్రీకాంత్ రెడ్డి,పొట్టి పాటి చంద్రశేఖర్ రెడ్డి,కల్లూరు ఓబుల్ రెడ్డి,పాత కుంట రమేష్ రెడ్డి,నీలం వెంకట సుబ్బారెడ్డి, నీలం గోవిందరెడ్డి,గుమ్మల్ల మధుసూదన్ రెడ్డి,వార్డు మెంబర్ మహేశ్వర్ రెడ్డి,మండల యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైన్స్ పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకోవాలి



వేంపల్లె, మేజర్‌న్యూస్: సైన్స్ పట్ల ప్రతి విద్యార్థి మక్కువ పెంచుకొని ప్రయోగాలు చేపట్టాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాల బయన్న పేర్కొన్నారు. గురువారం స్థానిక శ్రీనివాస పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ ముందస్తు వేడుకల్లో భాగంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమాజ అభివృద్ధిలో సైన్స్ పాత్ర అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక అభివృద్ధిలో శాస్త్రవేత్తల పాత్ర చాలా గొప్పది అ న్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని అవలంభిచడం ద్వారానే సమాజం అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు. కొంతమంది మోసగాళ్లు సైన్స్ మ్యాజిక్ ప్రయోగాలు చేస్తూ మాయలు, మహత్యాల పేరుతో ప్రజలను మోసాలను చేస్తున్నారని వాటిని తిప్పికొట్టాలని విద్యార్థులను కోరారు. కంప్యూటర్ యుగంలో మూఢనమ్మకాలను నమ్మరాదని చెప్పా రు. జన విజ్ఞాన వేదిక నాయకురాలు వై ఆరుణ, పాఠశాల కరస్పాం డెంట్ కేశవులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పిల్లలు ప్రశ్నించే గు ణాన్ని అలవర్చుకోవాలని కోరారు. శాస్త్రీయ దృక్పథాన్ని శాస్త్రీయ విధానాల్లో అనుభవించాలే తప్ప మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఆలోచనా సరళిని పెంపొందించుకోవాలని కోరారు. అసత్యాన్ని సత్యంగా నిరూపించేదే సైన్స్ అన్నారు. ప్రస్తుతం విద్యా విధానంలో మార్పులు రావాలని కోరారు. అనంతరం మూఢనమ్మకాలతో ప్రజ లకు ఎలా మోసం చేస్తున్నారో అనే విషయాలపై మ్యాజిక్ ప్రక్రియలను విద్యార్థుల చేత చేయించారు. అలాగే ఐస్ గడ్డమీద పాలకుండ పెట్టి పాలను పొంగించారు. అలాగే సలసలా కాగే నూనెలో నుంచి కాలే బజ్జీలను ఖాళీ చేత్తోనే బయటికి తీశారు. ఈ ప్రక్రియలలో వాటి వెనక ఉన్నది అంతా సైన్స్ అని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల నాయకులు డి. శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభియంత్ టెక్ ఎక్స్ పో ప్రారంభం

## పాల్గొన్న ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్



వేంపల్లె మేజర్‌న్యూస్ : అభియంత్ టెక్నికల్ ఎక్స్ పో-2025 ని ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజయ కుమార్ ప్రారంభించారు. గురువారం ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో విధ్యార్థులు పలు రకాల టెక్నికల్ ఎక్స్ బిట్స్ లను సాక్ భవనంలో ఏర్పాటు చేశారు. విధ్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను వైస్ ఛాన్సలర్ తో పాటు ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ లు సందర్శించారు. అనంతరం వీటి ఉపయోగాలపై అధ్యాయనం చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విధ్యార్థుల్లోని సృజనాత్మకత బయట పడుతుందని, భవిష్యత్తులో కొత్త ఆవిష్కరణలకు బీజం పడుతుందని వైస్ ఛాన్సలర్ అన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల నిరాహార దీక్షల శిబిరాలను సందర్శించిన దళిత వేదిక ప్రతినిదులు



కాశినాయన, మేజర్‌న్యూస్: బద్వేలు,గోపవరం మండలాల్లో పేద కూలీలు నిరాశ్రయులైన పెదలు బద్వేలు గోపవరం మండల కేంద్రము కేంద్రము నందు పేదలు బద్వేలు ఎస్టీ యస్సీ కులాల వారు గుడిసెలు వేసుకొని అక్కడ తాత్కాలిక ఉపశమనం పొందేందుకు వారు వేసుకున్న విషయం తెలుసుకున్న తర్వాత ఆంద్ర ప్రదేశ్ దళిత వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కడప రెడెన్న గారి ఆధ్వర్యంలో వారి బృందం గోపవరం మండల తహసిల్దార్ కార్యాలయము, బద్వేలు తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ,డీ.ఉదయ్ భాస్కర్ రాజు,గారితో ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వంగిపురం రెడ్డేన్న గారూ కడప జిల్లా అధ్యక్షుడు సీ. ఓబయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.నారాయణ దళిత వేదిక జిల్లా కన్వీనర్ బింగే ఓబులేసు, దళిత వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రటరీ ఒద్దెపోగు యోహాను,మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి దళిత వేదిక నాయకులు బింగే రాజు తదితరులు దళిత వేదిక బృందం ఆధ్వర్యంలో మాట్లాడుతూ పెదలైనవారికి కనీసం, ప్రతి పేద కుటుంబానికి రెండు సెంట్లు చొప్పున ఇంటి స్థలం, రెండు ఎకరాలసాగు భూమి పంపిణీ చేసి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు. గృహనివాసలకు పేదలకు గోపవరం బద్వేలు మండలాల్లోని పేదల కోసం ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూలిన కాంపౌండ్ గోడ కుప్పకూలిన విద్యుత్తు స్తంభం

### కాలిపోయిన ఫ్రిజ్‌లు, కూలర్లు, కంప్యూటర్లు-పట్టించుకోని అధికారులు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని మున్సిపాలిటీ రికవరీ సెంటర్ సమీపంలోని సదాశివారెడ్డి హాస్పిటల్ ప్రక్కన కాంపౌండ్ వాల్ ప్రమాదవశాత్తు కూలిపోయింది. అక్కడే ఉన్న వ్యక్తి విస్టా కారు కూడా నేల వాలింది. దీంతో చుట్టుపక్కల ఉన్న ఇండ్లలో కూలర్లు, ఫ్రిడ్జ లు, కంప్యూటర్లు కాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. ఈ విషయాన్ని స్థానికులు, మున్సిపల్ సిబ్బంది సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని వారు కోరుతున్నారు.

# శ్రీ సాయి విజ్ఞాన్ పాఠశాలలో నేడు రజతోత్సవ వేడుకలు

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : ఎంతోమంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తునిచ్చిన శ్రీ సాయి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 25 ఏళ్లు పూర్తి చేసుకుని రజతోత్సవ వేడుకలు ఈ నెల 28 నిర్వహిస్తున్నట్లు పాఠశాల వ్యవస్థాపకులు బి. మైథిలి, బి. భూపతి వెల్లడించారు. గురువారం సాయంత్రం పాఠశాల ఆవరణంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ కడప నగరంలోని అరవింద నగర్‌లో 1999 న ప్రారంభించిన పాఠశాల 2009 నాటికి వివేకానంద నగర్‌లో సొంత భవనాలతో నూతన ప్రాంగణంలోనికి అడుగిడుతామన్నారు. క్రమశిక్షణతో కూడిన, ఆధునిక సమాజ అవసరాలను తీర్చేలా శాస్త్రీయ, సాంకేతిక విద్యను అందిస్తూ, పరిమిత సంఖ్యలో విద్యార్థులను చేర్చుకుని. ప్రతి విద్యార్థి పట్ల బాధ్యత యుక్తమైన శ్రద్ధతో వారి పురోగతిని శ్రమించడమే మా లక్ష్యంగా ముందుకెళ్లామన్నారు. ఫలితంగా ఎంతోమంది ప్రభుత్వ ఉన్నతాధికారులుగా, మల్టీ నేషనల్ కంపెనీలలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారని చెప్పడానికి గర్విస్తున్నామన్నారు. తల్లిదండ్రుల మన్ననలను చూరగొని నగరంలో అత్యున్నత విద్యాసంస్థగా నిలిచి సాయి విజ్ఞాన్ పాఠశాల నేటికి 25 వసంతాలు పూర్తి చేసుకొన్నది తెలిపారు. శిల్పితో నైపుణ్యం ఉంటే కఠిన శిలలు సైతం శిల్పాలే గురువులో తపన ఉంటే అజ్ఞానులు సైతం విజ్ఞానులే అన్న అక్షరాలను నిజం చేస్తూ సాధారణ విద్యార్థులను సైతం విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దామన్నారు. శ్రీసాయి విజ్ఞాన్ విద్యార్థులు అన్నింటిలోను మిన్న అన్నట్లుగా చదువులోను, ఆటపాటలలోను, వకృత్వపోటీలలో చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలను సాధించారని వివరించారు. మా ఈ




పురోగతికి మా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మా ఉపాధ్యాయ బృందం'కు మా కృతజ్ఞతలు తెల్పుకొంటున్నామన్నారు. కడప నగరంలోని ఆదిత్య ఫంక్షన్ హాల్ లో ఈనెల 28వ తేదీ సాయంత్రం జరిగే శ్రీ సాయి విజ్ఞాన్ రజతోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యుడు ఎం.వి. రామచంద్రారెడ్డి, గౌరవ అతిథులుగా వై.ఎస్.ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అథితి సింగ్, యోగి వేమన యూనివర్సిటీ సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, ఫిజిక్స్ ప్రొఫెసర్ కె.కృష్ణా రెడ్డి , ప్రత్యేక ఆహ్వానితులుగా సిబిఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీ నారాయణ హాజరవుతున్నారని తెలిపారు.

# సాయినాధునికి ప్రత్యేక పూజలు

పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ పొలికేక సభ విజయవంతం

### ప్రత్యేక రాయలసీమ 2028 కల్ల ఇవ్వకపోతే అన్ని పార్టీలను బొందబెడతం. తిరగలేరు ఖబడ్దార్ - డాక్టర్ కుంచం ధ్వజం..

కడప, మేజర్‌న్యూస్ : తిరుపతి నగరంలో చైతన్య పురం ఆటో నగర్ దగ్గర ఆర్‌సిఆర్ హై స్కూల్ గ్రౌండ్ ఆవరణంలో అశేష జనవాహికతో ప్రత్యేక రాయలసీమ రాష్ట్రం కోసం 2028 లోపు ఇవ్వకపోతే అన్ని పార్టీలను బొందపెడతం. రాయలసీమ పౌరుషం ఏంటో చూపిస్తామని రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షులు కడప పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ కుంచెం వెంకట సుబ్బారెడ్డి ధ్వజమెత్తారు. గురువారం తిరుపతి రాయలసీమ పొలికేక సభలో మాట్లాడుతూ రాష్ట్రంలో పాలకులు ఎక్కడ తిరగలేరు. 1951 నుంచి రాయలసీమకు సంభందించిన ముఖ్యమంత్రులు కోట్ల విజభాస్కరరెడ్డి, వైస్.రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, కిరణ్ కుమార్ రెడ్డి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ రాష్ట్రపతి నీలం సజీవరెడ్డి, పెడకంటి వెంకట సుబ్బయ్య, నంద్యాల ఎంపీ పీవీ. నరసింహారావు ఎన్నికయ్యారు. వీళ్ళందరు కోస్తాకు, తెలంగాణాకు 294 సీట్లు ఉన్నాయని అక్కడ అభివృద్ధి చేశారు. మన రాయలసీమకు కేవలం 52 సీట్లు ఉన్నాయని అందరూ అక్కడే మొగ్గు చూపారు. రాయలసీమ పొలికేక ప్రత్యేక రాయలసీమ సాధనకై తిరుపతి నగరంలో చైతన్య పురం, ఆటోనగర్ దగ్గర, ఆర్‌సిఆర్ హై స్కూల్ గ్రౌండ్ ఆవరణలో జరిగిన సమావేశంలో ఈ క్రింద వివరించిన అంశములపై చర్చించడమైనది. రాయలసీమ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కార్యాచరణ ప్రణాళిక, పార్లమెంటులో ప్రత్యేక రాయలసీమ రాష్ట్రం ఏర్పాటు కోసం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం ప్రవేట్ బిల్లు ప్రవేశ పెట్టాలన్నారు. రాయలసీమ ప్రజల గుండె చప్పుడు ప్రత్యేక రాయలసీమ, దీన్ని రాజ్యంగా బద్ధంగా ఎలా సాధించాలి. సీమ సంస్కృతి,సాంప్రదాలైన ఉత్సవాలను, జాతరలను ప్రభుత్వమే ఘనంగా జరిపించాలి అదే విధంగా సీమ స్వాతంత్ర్యోద్యమం నాయకుల జయంతి, వర్ధంతులను ప్రభుత్వమే నిర్వహించాలి మరియు వారి స్మారకరాలను ప్రభుత్వమే అభివృద్ధి చేయుటకు కృషి చేయాలన్నారు. సీమ దళిత బంధు, రైతు బంధు పేరుతో ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షలు కేటాయించాలి. తెలుగు విశ్వవిద్యాలయం న్ని సీమ లో స్థాపించాలి. రాయలసీమ



విశ్వవిద్యాలయాలకు ప్రత్యేక నిధులు రాబట్టాలి. తిరుమల తిరుపతి దేవస్థానం లో రాయలసీమ యువతీ, యువకుల కే ఎక్కువ శాతం ఉద్యోగాలు కల్పించడం దేవస్థాన నిధులను రాయలసీమ ప్రాంత అభివృద్ధికి కేటాయించాలి. రైతులకు ప్రత్యేక ప్యాకేజీని ఏర్పాటు చేసి రైతుధ్యాన్యాన్ని నేరుగా రైతు అమ్ముకునే విధంగా ఏర్పాటు చేయుతుచ్చేయాలి. రాయలసీమ లోని అన్ని పరిశ్రమలలో సీమ వాసులనే 80శాతం ఉద్యోగులుగా నియమించుకోవడంపై చర్చించాలి. ప్రస్తుతం రాయలసీమ లో పెండిగ్ లో ఉన్న ప్రాజెక్టులన్నిటిని ఏ విధంగా త్వరి తగిన పూర్తి చేయించుకోవాలి. రాయలసీమ లో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపై చర్చ జరిగింది.రాయలసీమ లోని ప్రతి జిల్లాకు ఒక సాఫ్ట్ వేర్ కారిడార్లు ఏర్పాటు చేయాలి.సి పి ఎస్ రద్దు చేయాలి.రాయలసీమ రాష్ట్ర అభివృద్ధికి 10 లక్షల కోట్ల ప్యాకేజీ ఇవ్వాలి. గుంతకల్లు రైల్వే డివిజన్ ను రైల్వే జోన్ గా ప్రకటించాలి.సమావేశం విజయ వంతంగా జరిగి సభ్యుల కర తాలములతో పై తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించినారు. పై తీర్మానాలను భారత ప్రధాన మంత్రి వర్యులు నరేంద్ర మోడీజి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కి పంపడమైనదన్నారు..

# నేటి నుంచి మార్చి 8 వరకు ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

### ప్రముఖ ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ వై.ప్రమోద



కడప, మేజర్‌న్యూస్ : కడపలోని మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ 4వ వార్షికోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సంతాన సాఫల్య వైద్య నిపుణులు డాక్టర్ వై.ప్రమోద తెలిపారు. గురువారం సురక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఫిబ్రవరి 28 వ తేదీ నుంచి మార్చి 8 వ తేదీ వరకు మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో ఈ శిబిరం ఉంటుందన్నారు. శిబిరానికి విచ్చేసే సంతానలేమి దంపతులకు డాక్టర్ కన్సల్టేషన్ ఉచితమన్నారు. మహిళలకు బేస్ లైన్ స్కానింగ్ ఉచితమన్నారు.అలాగే పురుషులకు సెమెన్ అనాలసిస్ ఉచితంగా చేస్తామన్నారు.సామాజిక బాధ్యతతో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు . సంతాన లేమితో బాధపడుతున్న దంపతులకు ఉచితంగా కౌన్సిలింగ్ ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేస్తామన్నారు. శిబిరానికి విచ్చేసే వారు తమ వెంట పాత రిపోర్టులను తప్పక తీసుకురావాలన్నారు.తదుపరి వైద్య చికిత్సలలో రాయితీ సౌకర్యం ఉంటుందని తెలిపారు.కావున సంతాన లేమితో బాధపడుతున్న రాయ లసీమ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అపాయింట్మెంట్ కొరకు 7995629110,9347607515 అనే నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# ఎస్టీ బీసీ మైనార్టీ పేదల ఇల్లా పటాలను మంజూరు చేయాలి

### దళిత వేదిక జాతీయ అధ్యక్షుడు వంగపురం రెడ్డన్న

కడప, మేజర్‌న్యూస్ : బద్వేలు పట్టణంలోని చెన్నంపల్లె పొలం 1566 లో గత పది నెలలుగా గుడిసెలు వేసుకుని నివాసముంటున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేదలకు ఇళ్ల పట్టాలు వెంటనే మంజూరు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని దళిత వేదిక జాతీయ అధ్యక్షుడు వంగిపురం రెడ్డన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడు రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న దీక్ష శిబిరాన్ని దళిత వేదిక మరియు దళిత గిరిజన జెఏసి నేషనల్ నెహ్రూ అసోసియేషన్ సంఘాల ఆధ్వర్యంలో వారిని పరామర్శించి మద్దతు తెలపడం జరిగింది. పేదలు కడుపు గాలి తమకు సొంతింటి కల నెరవేర్చుకునే దానికి సంవత్సరాలుగా అధికారుల చుట్టూ ఆఫీసులు చుట్టూ తిరిగి వేచారి సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం చేసి గుడిసెలు వేసుకుని జీవనం కొనసాగిస్తూ ఉంటే వారికి న్యాయం చేయవలసిన అధికారులు ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం శోచనీయమన్నాడు. పేద ప్రజలకు అన్యాయం చేసే ఆలోచ



నను అధికారులు విరమించుకోకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేయుట కు వెనుకడబోమని ఆయన హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యూత్ అసోసియేషన్ జాతీయ నాయకులు ఎన్ నారాయణ, దళిత వేదిక జిల్లా కన్వీనర్ ఓబులేసు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మహాలక్ష్మి, దళిత వేదిక ఏరియా నాయకులు ఓ యోహాన్ రాజా తదితరులు మద్దతు పలికారు.

# గడువు లోపల ట్రేడ్ లైసెన్సులు రెన్యువల్ చేయించుకోండి : కమిషనర్ పి.జగన్నాథం

కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం పట్టణ పరిధిలో గల వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్సులు ఫిబ్రవరి 28వ తేదీ లోపల పెనాల్టీ లేకుండా రెన్యువల్ చేయించుకోవాలని కమలాపురం నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 1వ తేదీ నుంచి 25% పెనాల్టీతో రెన్యువల్ చేసుకోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. పట్టణంలోని వ్యాపారస్తులందరూ ట్రేడ్ లైసెన్స్ చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ తెలిపారు.

## సిరిబండి లాగుతూ అపశృతి వ్యక్తి మృతి



పులివెందుల క్రైమ్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం తుమ్మలపల్లె గ్రామంలో గంగమ్మ తిరుణాల సందర్భంగా సిరి బండి లాగుతున్న సమయంలో అపశృతి సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. బండి గాను ఎక్కడంతో నడుములు విరిగి తీవ్ర గాయాలతో పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే సమయంలో మృతి చెందడం జరిగింది.గత సంవత్సరం కూడా అపశృతి అప్పుడు కూడా ఓ వ్యక్తి మృతి భారీగా భక్తులు గ్రామస్తులు రావడంతో చోటు చేసుకున్న ఘటన తీవ్ర కళకలాని రేపుతోంది.

## వైవియూలో ఉత్సాహంగా క్రీడా పోటీలు



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల వార్షికోత్సవం, వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కళాశాల అంతర విభాగ క్రీడా పోటీలు గురువారం నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథ రెడ్డి, క్రీడా బోర్డు కార్యదర్శి , వ్యాయామ విద్యా, క్రీడ శాస్త్రాల విభాగాధిపతి డాక్టర్ కె రామ సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య రఘునాథరెడ్డి క్రీడాకారులను పరిచయం చేస్తున్నారు. ఉత్సాహపూరితమైన వాతావరణంలో వైవియూలోని అన్ని విభాగాల అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది, స్కాలర్లు, విద్యార్థులు పాల్గొనడం సంతోషకరమన్నారు. మొదటిరోజు జరిగిన క్రీడలలో విద్యార్థుల క్రికెట్ విభాగంలో లైఫ్ సైన్సెస్-1 , లైఫ్ సైన్సెస్-2 తలపడగా లైఫ్ సైన్సెస్-2 విజయం సాధించింది. అనంతరం హుమానిటీస్, ఇంటిగ్రేటెడ్ జట్లు తలపడగా ఇంటిగ్రేటెడ్ జట్టు విజయం సాధించింది. పరిశోధక విద్యార్థులు విభాగంలో సైన్స్ స్కాలర్స్ జట్టు మొదటి స్థానంలో, లెజెండ్ స్కాలర్స్ జట్టు రెండవ స్థానంలో నిలిచాయి. విజేతలకు ప్రదానాచార్యులు ఎస్ రఘునాథ్ రెడ్డి వ్యాయామవిద్యా మరియు క్రీడా శాస్త్రాల విభాగాధిపతి డాక్టర్ కె రామ సుబ్బారెడ్డి అభినందించారు.

## కర్ణాటక మద్యం 45 ప్యాకెట్లు స్వాధీనం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : పులివెందుల మండల పరిధిలోని పెద్దరంగాపురం క్రాస్ వద్ద కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యాన్ని అక్రమంగా అమ్ముతున్న వ్యక్తి ని అరెస్టు చేయడం జరిగింది. మరియు 45 కర్ణాటక మద్యం పాకెట్లునీ స్వాధీనం చేసుకోవడం జరిగినది. ఇందులో ఇన్స్పెక్టర్ ఎల్. చెన్నారెడ్డి మరియు ఎస్సై లు సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఇతర రాష్ట్రాలకి చెందిన మద్యాన్ని అమ్మడం నేరం అని మరియు అక్రమ మద్యానికి సంబంధించిన సమాచారం నీ ప్రజలు ఎక్సైజ్ అధికారులకి తెలియచేయాలి అని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2న వల్లూరులో ఉచిత వైద్య శిబిరం..

వల్లూరు మేజర్ న్యూస్ అభ్యుదయ ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వల్లూరు ఆధ్వర్యంలో మార్చి నెల 2వ తేదీ ఆదివారం వల్లూరు మండల పరిధిలోని గణేష్ పురం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సంస్థ ప్రతినిధులు జి.రాఘవ, ఏస్.వెంకటేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కడప నగరానికి చెందిన కడప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వంశీ విహారి, డాక్టర్ సాయి చరిత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, షుగర్, బి.పి. థైరాయిడ్, పక్షవాతం, అన్నిరకాల జ్వరాలు, కిడ్నీ, లివర్ సమస్యలకు ఉచిత వైద్యం, సలహాలు, అవసరమైనవారికి మందులు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. అలాగే మహిళలకు సంబంధించిన అన్నిరకాల వైద్యపరీక్షలు గర్భిణీ స్త్రీలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి

### గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ వినతిపత్రం



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఆర్జియూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటిల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు టీచింగ్ గెస్ట్ ఫ్యాకల్టీల సమస్యల పరిష్కారానికి సంబంధించి ఏపి హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజయ కుమార్ ని కోరారు. ఈ మేరకు గురువారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీకీ విచ్చేసిన ఆయనను గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ తరపున వినతిపత్రం అందజేశారు. హైకోర్టు తీర్పు ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటి నిమ్మకు నీరెత్తినట్లు అధికార పక్షం వ్యవహారిస్తుందని, తమకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. మినిమం టైం స్కేల్ లేదా 2022 ఏడాదిలో ఇచ్చిన జిఓ 110 ని ఇంప్లిమెంట్ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లి గవర్నర్ కౌన్సిల్లో ప్రవేశ పెడతామని, సాధ్యమైనంత త్వరలో సమస్యకు పరిష్కారాన్ని వెతుకుతామని వైస్ ఛాన్సలర్ హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

## ప్రతిపక్ష హెూదా ఇస్తే మీ బండారం బయటపడుతుందని భయం

ప్రజల బాగోగు కోసం ప్రతిపక్ష హెూదా అడిగేది - కూటం ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేది నేర్చుకోండి

ఒకసారి ఢిల్లీ గుర్తు తెచ్చుకోండి - డాక్టర్ సమరం సలహాలు ఇచ్చేది టిడిపి నాయకులు మానుకోవాలి

వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వంపై మండిపాటు



పులివెందుల, మేజర్‌న్యూస్: ఎక్కడ ప్రతిపక్ష హెూదా ఇస్తే మీ బండారం బయటపడుతుందని, మీరు ఇచ్చిన సూపర్ సిక్స్ పథ కాలను ఎక్కడ ఎండగడతాడోనని బయపడిప్రతిపక్ష హెూదా ఇవ్వడా నికి మీరు వెనకడుగు వేస్తున్నారు. టిడిపి నాయకులు డాక్టర్ సమరం సలహాలు ఇచ్చేది మానుకోవాలని, ప్రజల బాగోగు కోసం అసెంబ్లీలో జగన్మోహన్ రెడ్డి కి ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని, జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హెూదా ఇస్తే మీ ఆటలు సాగనివ్వరని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చే నేర్చుకోవాలని కౌన్సిలర్ ఖాదర్బాషా, సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు జహీర్ అహ్మద్‌లు అన్నారు. గురు వారం వైయస్ మనోహర్ రెడ్డి నివాస ప్రాంగణంలో విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ ఢిల్లీలో అమ్మది పార్టీ అధికారంలోకి వచ్చిన ప్పుడు బిజెపి పార్టీకి మూడు సీట్లు వస్తే బిజెపికి ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదా అని వారు గుర్తు చేశారు. ఇప్పుడు కూడా బిజెపి కూటమి ప్రభుత్వంలో ఉంది కదా జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హెూదా ఎందుకు ఇవ్వలేదని ఎందుకు ఇవ్వకూడదని వారు ప్రశ్నించారు. మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి మీ ఊరిలో నువ్వు వార్డు కౌన్సిలర్ కూడా గెలవలేని నీకు వైయస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించే నైతిక విలువలు లేవన్నారు. గురిగింజ నలుపు ఎరిగినట్టు నువ్వు వైయస్ కుటుంబం గురించి మాట్లాడేవాడివా అని వారు అన్నారు. రాజకీయాల గురించి మాట్లాడకుండా పెళ్లిళ్లు సంసారాల గురించి మాట్లాడడానికి నువ్వు ఏమన్నా డాక్టర్ సమరం అని వారు ప్రశ్నించారు. ఏదైనా మాట్లాడే టప్పుడు నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి చంద్రశేఖర్ ఆజాద్: డివైఎఫ్ఐ



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి ప్రణలొడిన గొప్ప దేశభక్తుడు చంద్రశేఖర్ ఆజాద్ అని ఆయన స్ఫూర్తితో కడప ఉక్కు కోసం పోరాడదామని జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ తెలిపారు.గురువారం నాడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి నీ పురస్కరించుకొని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జమ్మలమడుగు లో స్థానిక ఎన్జీవో కార్యాలయం నందు నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ దేశం గర్వించదగ్గ నేత ఆజాద్ అన్నారు.ఆయన పూర్తి పేరు చంద్రశేఖర్ సీతారాం తివారి అని ఆయన స్వాతంత్ర పోరాటంలో దేశ స్వాతంత్రం కోసం తన పేరులోనే ఆజాద్ అని చేర్చుకొని చంద్రశేఖర్ ఆజాద్ గా పిలువబడుతూ వచ్చాడన్నారు.ఆయన ఉత్తర ప్రదేశ్ లోని మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి కేవలం 30 సంవత్సరాల వయస్సులోనే దేశం కోసం ప్రాణాలను విడిచాడు అన్నారు. స్వాతంత్ర సమరయోధులైన భగత్ సింగ్ రాజు గురు రాంప్రసాద్ బిస్మిల్ లో సహచరుడు అన్నారు.చివరి అంకంలో బ్రిటిష్ సామ్రాజ్యం సైనికులు చుట్టుముట్టి ఆజాద్ ను అంతమొందించాలని బుల్లెట్ల వర్షం కురిపిస్తున్న నా చావు నా చేతుల్లో ఉంది శత్రువుల చేతిలో కాదు అని తుపాకీతో కాల్చుకొని వీర మరణం పొందాడు అన్నారు.అటువంటి గొప్ప దేశ భక్తుడిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం వుంది అన్నారు. దేశం కోసం ప్రాణాలు నేర్పించినటువంటి స్వాతంత్ర సమరయోధులకు కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసినటువంటి గౌరవం ఇవ్వడం లేదన్నారు. ఆజాద్ పోరాట స్ఫూర్తితో కడప ఉక్కు కోసం పోరాడదామని అన్నారు.కడప ఉక్కు మన హక్కు అని అది ఎవరి భిక్ష కాదని అన్నారు.కరువు,వలసలు నివారణ ఏకైక మార్గం కడప ఉక్కు పరిశ్రమ నే అన్నారు.ఇక్కడ ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభించక యువత తల్లిదండ్రులకు భారం కలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు అన్నారు.రాబోవు రోజులలో కడప ఉక్కు కోసం పోరాటాలు సాగిస్తామని అందులో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్,పట్టణ ఉపాధ్యక్షులు సుబహన్,యాసిన్,నిఖిల్,జగన్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి భోజనం ప్లేట్లు వితరణ





పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : స్వయంభు శ్రీ కోన గవేశ్వర స్వామి క్షేత్రం నందు మహా శివరాత్రి రోజున స్వామి వారిని తెలుగుదేశం పార్టీ పులివెందుల నియో జకవర్గం ఇన్చార్జి రవీంద్రనాథ్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస రెడ్డి, నలుమూలల నుండి అశేష భక్త జన వాహిని స్వామివారి దర్శించుకోవడం జరిగింది. శ్రీనివాస రెడ్డి ఆలయానికి భోజనం ప్లేట్లు ఇవడం జరిగింది. శివరాత్రి వేడుకల్లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ఆలయ కమిటీ వారు ధన్యవాద ములు తెలియచేయడం జరిగింది. ఇలాంటి మరెన్నో శివరాత్రులు ఇకడే జరుపుకోవాలని కోరు కుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యలు వద్దు బతికి సాధిద్దాం

**మానసిక భయందోళనలను విద్యార్థులు మానాలి - ఉన్నత లక్ష్యాలతో విద్యార్థులు ముందుకు వెళ్ళాలి**
**టిఎన్ఎస్ఎఫ్ రూపొందించిన పోస్టర్ల ఆవిష్కరణలో జాయింట్ కలెక్టర్..**




కడప మేజర్ న్యూస్ : విద్యార్థులు ఆత్మహత్యలు మాని బతికి సాధించాలని, ఉన్నత లక్ష్యాలతో బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. ఆత్మహత్యలు వద్దు - బ్రతికి సాధిద్దాం అని కడప జిల్లా టిఎన్ఎస్ఎఫ్ రూపొందించిన పోస్టర్లను గురువారం జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ కలెక్టరేట్లోని తమ చాంబర్లో ఆవిష్కరించారు. ప్రస్తుతం విద్యార్థులను చైతన్య పరుస్తూ మంచి అవగాహన కార్యక్రమాన్ని రూపొందించిన టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు అనవసరమైన భయాందోళనలు, అవమానాలు, చదువు ఒత్తిడి వీటితో ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తొందరపాటు నిర్ణయాలతో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని, మంచిగా చదువుకొని వివిధ రంగాలలో నిష్ణాతులుగా తయారై ఉజ్వల భవిష్యత్తును పొంది తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ మాట్లాడుతూ ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు మానసిక స్థితి, శక్తి సామర్థ్యాలను పరిగణలోకి తీసుకోకుండా తీవ్రమైన ఒత్తిడికి గురవుతూ తల్లిదండ్రుల ప్రేమ అనురాగాలను పక్కనపెట్టి ఇతరత్రా కారణాలతో జరుగుతున్న ఆత్మహత్య సంఘటనలు తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. ఇష్టంగా చదవండి "ఆత్మహత్యలు వద్దు - బ్రతికి సాధిద్దాం'' అనే అంశంపై విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపాలనే ఉద్దేశంతో కడప జిల్లా టిఎన్ఎస్ఎఫ్ బృందం సదస్సులు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తొందరపాటు నిర్ణయాలతో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కడప జిల్లా టిఎన్ఎస్ఎఫ్ విజ్ఞప్తి చేస్తుందన్నారు. పోస్టర్ల ఆవిష్కరించిన వారిలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి హమీద్, కార్యదర్శి అక్షయ్ కుమార్ రెడ్డి, నాయకులు బిల్లా నవీన్, రఘు, లక్ష్మణ్, ఫక్రుద్దీన్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు..

# వైభవంగా శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవాలు



బ్రహ్మంగారిమఠం మేజర్న్యూస్ : జగన్మాతా త్రికాలజ్ఞాని శ్రీ ఈశ్వరి దేవి మఠం నందు మూడవరోజు శివరాత్రి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలు జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి మఠం మఠాధిపతులు శ్రీ శ్రీ వీర శివకుమార్ స్వాముల వారి ఆధ్వర్యంలో నిర్వహించారు, గురువారం కార్యక్రమాలు అభిషేకం కుంకుమార్చన సర్వదేవత పూజలు రుద్ర హోమం పూర్ణాహుతి ,శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణమూర్తుల గ్రామోత్సవం నిర్వహించారు,అలాగే శ్రీ ఈశ్వరి మహాదేవి సింహ వాహనం పై ఊరేగింపుగా పురవీధుల గుండా భక్తులకు దర్శనం ఇచ్చారు, వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం అల్పాహారం ఏర్పాటు చేసినట్లు శ్రీ ఈశ్వరి దేవి మఠం కార్య నిర్వహణ అధికారి జగన్మోహన్ రెడ్డి తెలిపారు.


# నాటుసారా తయారు చేయడం చట్టరీత్యా నేరం

**నాటుసారా రహిత జిల్లా కొరకు కృషి చేయాలి - 8 సంవత్సరాలు జైలు శిక్ష ఐదు లక్షల వరకు జరిమానాలి**
**నాటుసారా పై 14405 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదులు చేయవచ్చు -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**




రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్: అన్నమయ్య జిల్లాను నాటుసారా రహితంగా రూపొందించేందుకు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నాటు సారా నిర్మూలనలో భాగంగా కలెక్టర్ అధ్యక్షతన నవోదయం 2.0 జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాటు సారా పై ప్రజల్లో అవగాహన కలిగించి నాటు సారాను పూర్తిగా నిర్మూలించడానికి ఈనెల 19 న రాష్ట్ర ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ మేరకు నాటుసారా అమ్ముట, తయారు చేయుట, రవాణా చేయుట, కలిగి ఉండుట చట్టరీత్యా నేరం అన్నారు. ఇందుకు 8 సంవత్సరాలు జైలు శిక్ష తోపాటు ఐదు లక్షల వరకు జరిమానా ఉంటుందన్నారు. జిల్లాలో ముఖ్యంగా 19 మండలాలలో నాటు సారా తయారు చేస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. ఏ కేటగిరి లో ఆరు గ్రామాలు, బి మరియు సి కేటగిరీలలో 32 చొప్పున గ్రామాలు ఉన్నట్లు ఎక్సైజ్ శాఖ గుర్తించారన్నారు. ఈ 19 మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి నాటు సారా రహితంగా రూపొందించేందుకు కృషి చేయాలన్నారు. నవోదయం 2.0 కార్యక్రమ విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా వ్యాప్తి చేయాలన్నారు. నాటు సారాయి వల్ల కలిగే దుష్ప్రభావాలను గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రభుత్వం ఐదు భాగాలుగా విభజించి తీసుకోవాల్సిన చర్యలపై మార్గదర్శకాలు జారీ చేసింది అన్నారు. మొదటి దశలో ఏ, బి కేటగిరీలోని గ్రామాలను క్షేత్రస్థాయిలో సందర్శించి గ్రామసభలు నిర్వహించి నాటు సారా తయారు చేయడం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో ఎస్ హెచ్ ఓ తాసిల్దారు సచివాలయ సిబ్బంది మరియు విఐఆర్ఓలు గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. నిరంతరం నాటు సారా వృత్తి నుంచి బయటికి రాని వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. అలాగే ఆ వృత్తిలో ఉన్నవారు బయటికి వచ్చేలా కళాజాత మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నాటు సారా తయారు చేసేవారు తిరిగి మరలా వృత్తిలోకి వెళ్లకుండా వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన రుణాలు ఇప్పించడం, ఏదైనా అంశంలో నైపుణ్యం ఉన్నవారికి తగు అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. బెల్లం వ్యాపారులతో సమావేశం నిర్వహించి నాటుసార తయారు చేసే వారికి బెల్లం అమ్మకాలు కొనసాగించకుండా అవగాహన పెంచాలన్నారు. అన్ని శాఖలు నిరంతరం పర్యవేక్షణ చేస్తేనే ఇది సాధ్యం అవుతుందని, ఆ మేరకు అధికారులందరూ బాధ్యతా యుతంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. అంతకుముందుగా నవోదయం 2.0 కార్యక్రమఅమలుపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జి. మధుసూదన్, సహాయ సూపరింటెండెంట్ వై.జోగేంద్ర, ఎల్డిఎం, డిఆర్డిఎ, పరిశ్రమలు, పంచాయతీ, అటవీ, గిరిజన సంక్షేమ శాఖ అధికా రులు, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మనవడు, అల్లుడు నుంచి రక్షణ కల్పించండి మహాప్రభో!



వీరబల్లి, మేజర్న్యూస్ : అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజవర్గం వీరబల్లి మండలం తన మనవడు సామినేని సునీల్ కుమార్, అతని భార్య నందిని, అల్లుడు సోమినేని వెంకటరత్నంల నుంచి తనకు ప్రాణహాని ఉందని, నాకు వారి నుంచి రక్షణ కల్పించాలని మండల పరిధిలోని మట్లి పెద్దూరుకు చెందిన వడ్లమూడి రామలక్షుమమ్మ పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు గురువారం వీరబల్లి పోలీస్ స్టేషన్లో బాధితురాలు పిర్యాదు చేసింది. పిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తన భర్త వడ్లమూడి వెంకటరమణ వారసత్వంగా తనకు సంక్రమించాల్సిన భూములను స్వాదీనం చేసుకొని మనవడు సోమినేని సునీల్ కుమార్, అల్లుడు వెంకటరత్నంలు ఇంటిలో కూడా ఉండనివ్వకుండా చిత్రహింసలకు గురిచేస్తున్నారని బాధితురాలు రామలక్షుమమ్మ పోలీసులకు తెలిపింది. ఈ ఇల్లు, భూములు అన్నీ మావి అని, నీకు ఎలాంటి సంబంధం లేదని, అన్నీ మా పేరుతో మార్చుకున్నాం అని వారు బెదిరుస్తున్నట్లు ఆమె తెలిపారు. తన ప్రమేయం లేకుండా నాకు చెందాల్సిన ఆస్తులు వాళ్లకు ఎలా సంక్రమించాయి అని ఆమె వాపోయారు. మంగళవారం రాత్రి తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి వేళలో మనవడు సునీల్, అతని భార్య నందిని, అల్లుడు వెంకటరత్నం లు ముగ్గురు ఇంటిదగ్గరకు వచ్చి కిటికీ కడ్డీలు మిషన్ తో కోసారు. శబ్దం విని నేను చూస్తే ముసల్ది ఇంటిలోనే ఉంది కిటికీ కోసేయి త్వరగా చెంపేసి వెళ్ళిపోదాం అని గట్టిగా అరిసారు. నేను బయటకు వచ్చి అడుగుతుండగా ముగ్గురు నా మీద దాడిచేశారు. వారి చేతిలో ఉన్న కత్తి , ఇనుప కడ్డీ తో నన్ను చంపబోయారు. కడ్డీ తగిలి చేతికి గాయం అయింది. అదే సమయంలో కాపాడండి అని నేను గట్టిగా పెట్టిన కేకలు విని ఊరి జనం వచ్చి నన్ను కాపాడారు. ఆ సమయంలో చేతికి గాయం కూడా అయింది. అర్ధరాత్రి వేళలో ఎంధుకు ఈ పని చేస్తున్నారు అని ఊరి జనం అడిగితే మా ఇష్టం మీరెవరు అని, మా వెనకాల ఒక పెద్ద మనిషి ఉన్నాడు అని గట్టిగా అరిశారు. వాళ్లు కొట్టిన దెబ్బలకు బుధవారం పోలీస్ స్టేస్తన్ కు రాలేకపోయాను. ఈ రోజు ఆరోగ్యం కూడటపడిన తర్వాత వారిమీద పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసాను. ఆ ముగ్గురి నుంచి తనకు రక్షణ కల్పించాలని వీరబల్లి యస్ఐ కి ఆమె చేసిన ఫిర్యాదులో పేర్కొంది.

# బండలాగుడు పోటీలలో మైదుకూరు ఎద్దులకు మొదటి బహుమతి



చాపాడు మేజర్ న్యూస్ : మహాశివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని అల్లాడుపల్లి గ్రామంలో ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 6జతల ఎద్దులు పాల్గొన్నాయి.అందులో కడప జిల్లా మైదుకూరు టౌన్ కు చెందిన కుర్రా వెంకటేష్ యాదవ్ ఎద్దులు 20 నిముషముల కాలవ్యవధిలో (2049.4 అడుగులు) లాగి మొదటి బ్రహుమతి రూ "1,00,116లు గెలుచుకున్నారు. కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం చౌటుపల్లి గ్రామానికి చెందిన మార్తల చంద్ర ఓబుల్ రెడ్డి ఎద్దులు (అఖండ దుబ్బన్న గిత్తలు)1920 అడుగులు లాగి రెండవ బ్రహుమతి 70,116రూపాయలు గెలుచుకున్నారు. కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం రంగసాయి పల్లి గ్రామానికి చెందిన యంవిఎస్ఆర్ బుల్స్) మార్తల వెంకటసుబ్బారెడ్డి ఎద్దులు 1896.1 అడుగులు లాగి 3వ బ్రహుమతి గెలుచుకున్నాయి.ఈ పోటీలల్లో గెలుపొందిన వారికి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్ చేతుల మీద బహుమతులు అందజేశారు. ఎద్దుల పోటీలలో ఆలయ ఉత్సవ కమిటీ మెంబర్లు గోసుల వెంకట్ రెడ్డి, వీరారెడ్డి, మేకల బాబు, గుత్తి నారాయణ యాదవ్, యాపర్ల వెంకట సుబ్బారెడ్డి, మండల టిడిపి ఇన్చార్జి పల్లవోలు సుధాకర్ రెడ్డి, ద్వార్సల గురువిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# ఉద్యోగం రాలేదని యువకుడు ఆత్మహత్య



జమ్మలమడుగు మేజర్న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ వద్ద యువకుడు ఉద్యోగం రాలేదని మనస్థాపానికి గురై రైలు కింద పడి ఆత్మహత్యచేసుకున్నాడు విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్నూలు జిల్లా ఉయ్యాలవాడ మండలం కాకరవాడగ్రామానికి చెందిన దండే రాజ మహేంద్ర రెడ్డి కుమారుడు దండే హరీష్ రెడ్డి(28) ఉద్యోగం రాలేదని మనస్థాపా నికి గురై గురువారం ఉదయం ఐదు గంటలకు జమ్మలమడుగు రైల్వేస్టేషన్లో ధర్మవరం ఎక్స్ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఆ పరమశివుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి

– అన్నమయ్య జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ ఆకాంక్ష



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కురబలకోట మండలం,కంటేవారిపల్లి నందు వెలసిన శ్రీమల్లేశ్వర స్వామిఆలయాన్నిగురువారం టిడిపి బీసీ సెల్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ సందర్శించారు.ఇందులో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ హిందువులకు అత్యంత ముఖ్యమైన పర్వదినాలలో మహాశివరాత్రి ఒకటని,ఈ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు.తంబళ్లపల్లి నియోజకవర్గంలోని శైవక్షేత్రాలలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసిందన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆయా ఆలయ కమిటీలు మెరుగైన సౌకర్యాలు కల్పించాయన్నారు.ఆలయాల అభివృద్ధి,పునర్నిర్మాణాల కొరకు తనవంతు సహాయ, సహకారాలు అందజేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఆ పరమశివుడు ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# గుంతవారిపల్లెలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

– ఇరువురికి గాయాలు : విచారణ చేస్తున్న పోలీసులు



**బి.కొత్తకోట మేజర్‌న్యూస్ :** భూవివాదంలో బి.కొత్తకోట మండలం, గుంతవారిపల్లెలో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది.ఈ ఘర్షణలో ప్రత్యర్థుల చేతిలోరఘునాథ్‌రెడ్డి(60), పి.అమరావతమ్మ(55)అనేవారు గాయపడ్డారు.వీరికి బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.బి.మల్ రెడ్డి,బి.జనార్దన్ రెడ్డి,బి.రెడ్డి శేఖర్ రెడ్డి,బి.వెంకట రమణ రెడ్డి,బి.మమత అనే వారు భూమి విషయమై తమపై దాడి చేసి గాయపరిచారని పోలీసులకు తెలిపారు.ఈ ఘటనపై స్థానిక పోలీసులు విచారణ చేపట్టారు.అయితే ఘర్షణకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ పాత్రపై ఆదిత్యలో వర్క్‌షాప్

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఇంజనీరింగ్ కళాశాలల్లో ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ పాత్రపై మదనపల్లి పట్టణం,పుంగనూరు రోడ్డులో గల ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం ఈ.సీ.ఈ విద్యార్థులకు రెండు రోజులపాటు ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ సెల్ (ఐఐసీ) క్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఐఈటీఈ) సంయుక్తంగా నిర్వహించబడినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్.రామలింగారెడ్డి మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం కళాశాల డైరెక్టర్ డాక్టర్.ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లు అన్ని ఆటోమేటివ్ ఎలక్ట్రానిక్ పరికరాలలో కావలసిన విధులను నిర్వహించడానికి ఉపయోగిస్తారన్నారు వాటి వల్ల ఎలక్ట్రానిక్ వస్తువుల పరిమాణం తగ్గి వాటి పనితనాన్ని పెంచుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్ బాబు,ఈ.సీ.ఈ విభాగాధిపతి డాక్టర్.కె.వి.వరప్రసాద్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# మిట్స్ కళాశాలలో ఆరురోజుల ప్రొఫెసనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల), చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ (ఎన్ఐటీటీటీఆర్) సహకారంతో ఆగ్మెంటెడ్ రియాలిటీ అండ్ వర్చువల్ రియాలిటీ"పై ఆరు రోజుల పాటు ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను నిర్వహించింది.ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ డాక్టర్ పి.మల్లిగ, ప్రొఫెసర్ అండ్ హెడ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం,ఎన్ఐటీటీటీఆర్,చెన్నై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలలో పరిశ్రమ ధోరణులు విద్య,పరిశోధన పరిశ్రమ అనువర్తనాలపై వాటి ప్రభావంపై ఆమె వివరించడం జరిగింది. విద్య,ఆరోగ్య సంరక్షణ,గేమింగ్ ఇంజనీరింగ్ వంటి రంగాలను వేగంగా మారుస్తున్న ఆగ్మెంటెడ్ రియాలిటీ అండ్ వర్చువల్ రియాలిటీ (ఏఆర్ అండ్ వీఆర్) గురించి వారి అవగాహనను పెంచుకోవాలనుకునే అధ్యాపకులు,పరిశోధకులు నిపుణుల కోసం ఈ ప్రోగ్రామ్ రూపొందించబడిందన్నారు.టెక్నాలజీ పరిశ్రమలను వేగంగా మారుస్తున్న యుగంలో, ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్) వర్చువల్ రియాలిటీ (వీఆర్) మనం పనిచేసే విధానం,నేర్చుకునే విధానం ,పరస్పర చర్య చేసే విధానంలో విప్లవాత్మక మార్పులు చేసే సామర్థ్యంతో కొత్త సాధనాలుగా ఉద్భవించాయన్నారు.సాంకేతిక పురోగతులు ,వృత్తిపరమైన నైపుణ్యం మధ్య అంతరాన్ని తగ్గించడానికి, ఈ డైనమిక్ రంగంలో అభివృద్ధి చెందడానికి అవసరమైననైపుణ్యాలు జ్ఞానంతో విద్యార్థులను సన్నద్ధం చేయడానికి ఏఆర్ ,వీఆర్ పై ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (పీడీపీ) రూపొందించబడిందన్నారు.ఏఆర్ వీఆర్ టెక్ పరిశ్రమకే పరిమితం కాలేదు.సర్జికల్ సిమ్యులేషన్ల కోసం ఆరోగ్య సంరక్షణలో లీనమయ్యే అభ్యాసం కోసం విద్యలో వర్చువల్ ప్రాపర్టీ టూర్‌ల కోసం రియల్ ఎస్టేట్‌లో గేమింగ్ ,స్టోరీ టెల్లింగ్ కోసం వినోదంలో వీటిని స్వీకరించడం జరుగుతోందని,ఇంటర్ డిసిప్లినరీ స్వభావంఏఆర్‌వీఆర్‌నైపుణ్యాలనుఅత్యంత బహుముఖంగా చేస్తుందన్నారు. ఆగ్మెంటెడ్ రియాలిటీ ,వర్చువల్ రియాలిటీపై ప్రొఫెషనల్‌డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ అనేది నిపుణులు ఔత్సాహిక సాంకేతిక నిపుణులు లీనమయ్యే సాంకేతికపరిజ్ఞానాల ప్రపంచంలోకి ప్రవేశించడానికి ఒక పరివర్తన కలిగించే అవకాశం.ఏఆర్‌వీఆర్‌యొక్క శక్తిని ఉపయోగించుకునే నైపుణ్యాలతో పాల్గొనేవారిని సన్నద్ధం చేయడం ద్వారా ఈ కార్యక్రమం వ్యక్తిగత కెరీర్ అవకాశాలనుపెంచడమేకాకుండావిస్తృత స్వీకరణకు దోహదం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,ఐ.క్యూ.ఏ.సి.కో–ఆర్డినేటర్ డాక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి ప్రభుత్వం పూర్తిగా పోసాని పై కక్ష సాధింపు పనే

– మాజీ ఎమ్మెల్యే కొరముట్ల


**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం కక్ష సాధింపు దిశగా ప్రయాణిస్తుందోందని రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సినీ రచయిత, నిర్మాత, డైరెక్టర్ పోసాని కృష్ణ మురళి ని కేవలం కక్ష సాధింపు తోనే డమ్మీ కేసులు పెట్టి వేధిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం అధినాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు రాష్ట్రంలో వైసీపీ నాయకులను టార్గెట్ గా పెట్టుకొని పూర్తిస్థాయిలో హింస వాదాన్ని ప్రోత్సహిస్తున్నదని ఆయన అన్నారు. ప్రజా సమయములో ఇటువంటి తప్పుడు కేసులు ఎక్కువ కాలం ఉండవని ఈ విషయాన్ని ఉమ్మడి నాయకులు తెలుసుకోవాలని అన్నారు. ఉమ్మడి ప్రభుత్వం వచ్చినప్పటినుండి వైసీపీ నాయకుల మీద అరెస్టులు దౌర్జన్యాలు దాడులు పెరుగుతున్నాయని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అనంతరం ఓబులవారిపల్లె పోలీస్‌స్టేషన్లో పోసాని కృష్ణమురళి ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి ధ్వజారెడ్డి, ముద్దా బాబుల్ రెడ్డి, కిషోర్ రెడ్డి, తోట శివ సాయి, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, నాయిని హరి కృష్ణారెడ్డి, గౌతంరెడ్డి దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, రామకృష్ణ సిద్దయ్య, తిప్పన దుర్గయ్య, యూత్ లీడర్ శివారెడ్డి, కృష్ణారెడ్డి, రమణ, వినోద్ కన్నా, భరత్, కరిముల్లా, అన్వర్ భాష, కోడూరు మస్తాన్, ముజీబ్ తో పాటు వైసిపి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

– సీఐటీయు ఆధ్వర్యంలో నిరసన

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద సీఐటీయు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు.కార్మికులకు భద్రత కల్పించాలని,పర్మినెంట్ చేయాలని,అప్పటి వరకూ అప్కాస్ లోనే కొనసాగించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు,సిఐటియు జిల్లా కోశాధికారి టి.హరీంద్రనాథ్ శర్మలు మాట్లాడుతూ కార్పోరేట్లకు ఊడిగం చేసే సీఎం చంద్రబాబునాయుడు లాంటి వాళ్లు అన్నిసంస్థలను కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలోకి తీసుకొచ్చి దోపిడీకి ఊతమిచ్చారన్నారు.ఎన్నికల సమయంలో మాత్రం అవుట్సోర్సింగ్ విధానాలను రద్దుచేసి కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా చేస్తామని హామీలు గుప్పించే నాయకులు ఎన్నికల తర్వాత కార్పొరేట్లకు ఊడిగం చేయడమే తమ పనిగా పెట్టుకుంటున్నారని విమర్శించారు.గత ప్రభుత్వంలో కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి దాని స్థానంలో ఆప్కాస్ విధానం తీసుకురావడంతో కార్మికులకు కొంతమేర ఉపయోగ పడిందన్నారు.ఆ సమయంలో తమను ప్రభుత్వ ఉద్యోగులుగా చేస్తారని కార్మికులు ఆశ పడ్డారే కాని అది అమలుకి నోచుకోలేదన్నారు.ఇటీవల అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వంఆప్కాస్‌నురద్దుచేసితిరిగికార్మికులశ్రమను దోచుకోవడానికి ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతిలో కార్మికులందరినీ చేర్చాలని ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. రోజురోజుకు పట్టణాలు వేగంగా విస్తరిస్తున్న క్రమంలో కార్మికులపై పనిభారం పెరుగుతోందని కావున మరింత మంది కార్మికులను పారిశుద్ధ్య విభాగంలో చేర్పించి పని భారాన్ని తగ్గించాలని కోరారు.కార్మికులకు సోపులు, యూని ఫామ్,చెప్పులు, సోపులు, ఆయిల్, బ్లౌజులు,మాస్కులు తదితర సామాగ్రి ఇవ్వాల్సి ఉన్న ఇంతవరకు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు.ఇలా కార్మికులకు ఇవ్వాల్సిన సౌలభ్యాలు కల్పించకుండా పట్టణం సుందరంగా ఉండాలంటే ఎలాసాధ్యమవుతుందనినిలదీశారు.స్వచ్ఛఆంధ్ర,స్వచ్ఛభారత్, స్వచ్ఛ బి.కొత్తకోట అనే ప్రకటనలకే పరిమితం కాకుండా వాటిని అమలు చేసే విధంగా నాయకులు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కార్మికులను పర్మినెంట్ చేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు.అలా కాకుండా కార్మికుల శ్రమను దోచు కోవాలని చూస్తే మాత్రం కార్మిక ఉద్యమాన్ని తీవ్రతరం చేసి ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు కార్మికులు నడుంబిగించాల్సివస్తుందనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శివ,శ్రీనివాసులు, వెంకటేష్, రమణ, నరసింహులు, లగుమమ్మ, రమణమ్మ ,లక్ష్మిదేవిపాల్గొన్నారు.



# అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**నందలూరు మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి ని పురస్కరించుకొని రాజంపేటలో గల హత్యారాల క్షేత్రం నందు నందలూరు మండలం నకు చెందిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు కామాక్షయ్య మాట్లా డుతూ గత మూడు సంవత్సరాల నుండి మా ట్రస్ట్ ఆధ్వర్యంలో హత్యరాల క్షేత్రంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతూ ఉందని అన్నారు. ఇక్కడికి విచ్చేసినటువంటి భక్తులకు భోజనవసతికల్పించడం ఎంతో ఆనందంగా ఉందని వారుఅన్నారు.ప్రతి ప్రతి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇక్కడ సుమారు 1000 మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అన్నారు. మాకు ఈ కార్యక్రమానికి స్థలం ఇచ్చి సహకరించిన ఆలయ సిబ్బందికి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోట్రస్టుసభ్యులునాగరాజు లక్ష్మీ నరసయ్య,లాలు,సాయి,హరికృష్ణతదితరులు పాల్గొన్నారు.



# శివరాత్రి వేళ శివాలయాలయాల్లో శ్రీరామ్ చినబాబు ప్రత్యేకపూజలు




– ఆశీర్వచనాలు అందించిన వేదపండితులు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గం,నిమ్మనపల్లి మండలం తవలం గ్రామంలో వెలసిన శ్రీనేలమల్లేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనకు మాజీ ఎంపిపి రామకృష్ణ,సర్పంచ్ మల్లప్ప,మోడెం శివకుమార్ లు సాధరంగా స్వాగతం పలికి స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు.అలాగే ఆలయ పూజారులు శ్రీరామ్ చినబాబుకి తీర్థ ప్రసాదాలు అందజేశారు.మదనపల్లి మండలం వేంపల్లి గ్రామం మల్లయ్య కొండపైన పురాతన చరిత్ర కలగిన శివాలయాన్ని సందర్శించి శివరాత్రి సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ పర్యటనలో ఆయన వెంట రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు, తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్ మరియు శ్రీకాంత్,శశి,ప్రకాష్ నాయుడులు పాల్గొన్నారు.అదే విధంగా పట్టణంలోని నీరుగట్టువారిపల్లె లో గల నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం నందు అంగరంగ వైభవంగా నిర్వహించిన స్వామివారి కళ్యాణోత్సవంలో తన సోదరుడు గుండ్లపల్లి యోగేశ్వర బాబు (పెదబాబు)తో కలసి శ్రీ రామ్ చినబాబు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.అదేక్రమంలో తంబళ్లపల్లె మల్లయ్యకొండ నందు మహాశివరాత్రి పండుగ సందర్భంగా కుటుంబ సమేతంగా శ్రీభ్రమ రాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో జరిగిన పూజ కార్యక్రమాల్లో తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి పరిశీలకులు సీడ్ మల్లికార్జున నాయుడు,మోడెం శివ కుమార్ తో కలసి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు.

# నేలమల్లేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

– ఘనస్వాగతం పలికిన తెలుగుదేశం శ్రేణులు


**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :**
నిమ్మనపల్లి మండలం,అగ్రహారం పంచాయతీలో వెలిసిన నేల మల్లేశం స్వామిని మహాశివరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా గురువారం దర్శించుకున్నారు.ఆలయ కమిటీ ఎండోమెంట్ అధికారులు భక్తుల కోసం దర్శన ఏర్పాట్లు చేపట్టారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు గురువారం స్వామి వారిని దర్శించుకున్నారు.స్వామివారి దర్శనానికి విచ్చేసిన మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు మండల తెలుగు తమ్ముళ్లు ఘనస్వాగతం పలికారు.పీలేరుకు చెందిన కళా బృందాలు ద్రౌపతి వస్త్రాభరణం నాటకం ప్రదర్శించారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యేతో మాట్లాడుతూ అతి పురాతన శివాలయంగా పేరుగాంచిన నేల మల్లేశ్వర స్వామి తిరుణాలకు విచ్చేసిన భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలతో పాటు రెండు మూడు నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి నేల మల్లేశ్వర స్వామిని దర్శించు కుంటారని తెలిపారు.మదనపల్లి నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు,టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికారి ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,ఆలయ ఈవో మంజుల,



ఉత్సవ కమిటీ చైర్మన్ మేష రామకృష్ణ,తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు రాజన్న,సర్పంచి రెడ్డప్ప,మాజీ సర్పంచ్ రెడ్డప్ప,వడ్డెర సంఘం సభ్యులు సుధాకర్,జయప్ప, ఓబుల్ రెడ్డి,మహేష్ రెడ్డి,షఫీ,ఖాసిం, మల్లికార్జున ,జయరామ్, రెడ్డప్ప, శ్రీపతి, జెసిబి వేణు, చిన్నమహేష్,మల్లికార్జున నాయుడు,జనసేననాయకులుజగదీష్,పెద్ద సంఖ్యలుటిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్వో ప్లాంట్ సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలు ఇవ్వని పంచాయతీ

**పీలేరు మేజర్ న్యూస్ :**
పీలేరు గ్రామపంచాయతీ పరిధిలోని 26 ఆర్వో ప్లాంట్ల ద్వారా త్రాగునీటి నీళ్ళని సరఫరా చేసే 26 మందికి గత ఆరు నెలలుగా పంచాయతీ కార్యదర్శి గురు మోహన్ జీతాలు ఇవ్వలేదు. వారికి కిరణా దుకాణాలలో అప్పులు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. వారికి ఇస్తున్న జీతం నెలకు 6000 రూపాయలు మాత్రమే ఉదయం రెండు గంటలు మాత్రం నీటిని సరఫరా చేస్తున్నారు . వీరందరికీ తొమ్మిది లక్షల 36 వేల రూపాయలు పంచాయతీ వారు ఇవ్వాల్సి ఉంది. ఎంపీ మిథున్ రెడ్డి పీలేరు వాసుల దాహార్తిని తీర్చుటకు ప్రతి ఆర్వో ప్లాంట్ నిర్మాణానికి సుమారు 5 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. నీటి సరఫరా నిర్వహణ ఖర్చులు పంచాయతీ వారే భరించాల్సి ఉన్నది. పంచాయతీ కార్యదర్శి గురు మోహన్ ను వివరణ కోరగా 26 మందికి ఆరు నెలలుగా జీతాలు ఇవ్వని విషయం వాస్తవమేనని సర్పంచ్ హబీబ్ భాష సిబ్బందిని నియమించుకునే ముందు డిపిఓ నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంది అయితే అల్గా కాకుండా అతని ఇష్టానుసారం సిబ్బందిని నియమించుకుని జీతాలు చెల్లించారని నేను కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్నప్పటి తరువాత ఎంపీడీవో ద్వారా డిపిఓ కుఅనుమతికై సమాచారాన్ని పంపానని పై అధికారుల నుండి అనుమతి వచ్చిన తర్వాత జీతాలు చెల్లిస్తామని తెలిపారు.



# మహాశివరాత్రి వేళ జనసేన ఆధ్వర్యంలో భక్తులకు అన్నవితరణ

– హాజరైన జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని సిటిఎం రోడ్డు నందు వెలసిన శ్రీమంజునాథ స్వామి ఆలయం వద్ద గురువారం జనసేన పట్టణ అధ్యక్షుడు జగదీష్ బాబు నాయిని ఆధ్వర్యంలో యువ నాయకులు హరిహరన్ నేతృత్వంలో సుమారు 500 మందికిపైగా అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగామదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయు లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅ పరమ శివుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని,ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, సుఖ సంతో షాలతో జీవించాలని కోరుకున్నారు.జనసేన యువ నాయకులు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ముందుండడం శుభపరిణా మమన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సిఐ రాజేంద్ర,రిటైర్డ్ హెడ్మాస్టర్ సోమశేఖర్,కుమార్ రాయల్, లతీఫ్, అశోక్,సోను, నవాజ్, ఉమా, హర్షసత్య, దినకర చౌదరి,పునీత్ చౌదరి, రియాన్,సుహేల్,భాను,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పీలేరులో బెల్లం వ్యాపారస్తులకు సీఐ సుబ్బారెడ్డి కౌన్సిలింగ్



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరులో బెల్లం వ్యాపారస్తులకు ఎక్సైజ్ సీఐ సుబ్బారెడ్డి గురువారంతన కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. బెల్లం వ్యాపారస్తుల నాటు సారా తయారీ వారికి అమ్ముతున్నారని దానివల్ల సారా తయారీదారులు గ్రామస్తులకు విచ్చలవిడిగా అమ్ముతున్నందున మద్యం దుకాణాలలో వ్యాపారాలు తగ్గాయని తండావాసులు 10 కిలోల నుండి 50 కిలోల వరకు బెల్లం తీసుకువెళుతున్నట్టు తన దృష్టికి వచ్చిందని ఇంటి వాడుకలకు పండుగలకు తినుబండారాలు చేయుటకు మాత్రమే రెండు కిలోల వరకు లేదా ఐదు కిలోల వరకు అమ్మితే అందులోఅర్థంఉందనిఇకమీదట బెల్లం కొనుగోలుదారుల సెల్ ఫోన్ నెంబరు వారి పేరు ఒక పుస్తకంలో నమోదు చేయాలని ప్రతివారం ఉన్న స్టాకులో అమ్మకం నిలువ చూపాలని పీలేరులో రామా నాయక్ తాండ, మర్రిమాకుల పల్లి తాండ, కె.వి పల్లి మండలంలో జిల్లెల్ల మంద తాండ అడవి ప్రాంతాలలో సారా తయారుచేసి పట్టణాలలో గ్రామాలలో విక్రయిస్తున్నట్లు తెలిసిందని సారా తయారీదారుడు పట్టుబడితే వారి నుండి పూర్తి వివరాలను సేకరించి బెల్లం ఎవరి వద్ద తీసుకున్నావో ఎన్ని కిలోలు తీసుకున్నావో అని కూటిని లాగే బెల్లం అమ్మిన వారిపై కేసు నమోదు చేస్తామని సిఐ సుబ్బారెడ్డి తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే కొరముట్లపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన జనసేన నాయకులు

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం –కుయ్ కుయ్యమనే సైరన్ పోవడంతో నీవు ఏం చేస్తున్నావు అర్థం కావడం లేదా అంటూ,జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సూటిగా ప్రశ్నించారు.గురువారం మండల కేంద్రమైన చిట్వేలి జనసేన కార్యాలయంలో జనసేన మండల నాయకుడు మదాసు నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఓబులవారిపల్లి మండలం వై కోట సమీపంలోని శేషాచలం అడవుల్లో జరిగిన ఏనుగుల దాడి ఘటనపై కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడిన తీరును ఆయన తప్పు పట్టారు. ప్రభుత్వ తప్పిదం వల్లే ఏనుగులు సంచరించాయన్నడం విజ్ఞత కోల్పోయి మాట్లాడడమేనన్నారు. ఏనుగులు వాటి ఇష్టమైన చోట సంచరిస్తాయని అది ప్రభుత్వ తప్పిదం ఎలా అవుతుందని ప్రశ్నించారు. సంఘటన జరిగిన వెంటనే అసెంబ్లీ సమావేశాల నుంచి కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ను పంపించి వేశారన్నారు. వాస్తవాలు తెలుసుకున్న తర్వాతనే ఆయన అసెంబ్లీలో మాట్లాడారని చెప్పారు. పవన్ కళ్యాణ్




మాటల్లో ఎక్కడ ఎవరిని నిందించే విధంగా లేదన్నారు. సాధారణంగా అడవుల్లోకి అటవీశాఖ అధికారుల అనుమతితోనే వెళ్ళవలసి ఉందని. అలా కాకుండా అడ్డదారిన వెళ్లడం ఎర్రచందనం కేసుల్లో నిందితుడుగా ఉన్న రాజశేఖర కారణంగానే ఆ దారిన వెళ్లి ఉంటారని. పవన్ కళ్యాణ్ చెప్పారు అన్నారు. దాన్ని కొరముట్ల శ్రీనివాసులు రాజకీయం చేయడం తగదన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా వైసిపి కి పేటెంట్ అని విమర్శించారు. అభం శుభం తెలియని ఎస్టీలు అని కొరముట్ల మాట్లాడడం తగదు అన్నారు. తాను అన్నేళ్ళు ఎమ్మెల్యేగా పనిచేసి ఎంతమంది ఎస్టీలకు మేలు చేశారు. ఎన్ని ఎస్టీ కాలనీలకు రోడ్డు వేయించారు. లెక్క చెప్పాలని నాగేంద్ర నిలదీశారు .ఎమ్మెల్యేగా గెలిచిన ఏడు నెలల్లో అరవ శ్రీధర్ చరిత్ర సృష్టించారన్నారు. తమ నాయకుడితో మాట్లాడి గంటల వ్యవధిలోనే ఎక్స్గ్రేషియన్ మంజూరు చేయించిన ఘనత శ్రీధర్ కే దక్కుతుందన్నారు. ముక్కారూపానందరెడ్డి కుటుంబాన్ని విమర్శించడం తగదన్నారు. వారు బాధితుల పక్షాన నిలచి మృతులకు 1.లక్ష రూపాయల ప్రకారం అంత్యక్రియలకు 20వేల ప్రకారం ఇంటికి వెళ్లి అందించారన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని, హితవు పలికారు. అభివృద్ధిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు జోగినేని మని, పగడాల వెంకటేశు, మాదాసు నరసింహులు, మద్దెల వెంకటసుబ్బయ్య పగడాల చంద్రశేఖర్ సుధీర్ రెడ్డి ,మద్దూరు మన్మధ , షేక్ రియాజ్ మాదాసు శివ పగడాల శివ, గుర్రంకొండ మనీ పెద్దం గారి సాయి కొనిశెట్టి శివ కడుమూరు సుబ్రహ్మణ్యం సువారపు నాగేశ్వరరావు దండు రమేష్ సువ్వారపు హరి ప్రసాద్ ఆనందల సాయి పవన్ రాజు మలిశెట్టి ప్రణీత్ మాదినేని రాజా సింగనమల శివ తదితరులు పాల్గొన్నారు.

# “వైఎస్ఆర్” జిల్లాను నాటుసారా రహితంగా మార్చడమే “నవోదయం 2.0” ధ్యేయం..!

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

నాటుసారా తయారీపై టోల్ ఫ్రీ నెం : 14405 కు కాల్ చేసి సమాచారమివ్వండి



కడప, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్ జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చడమే.. నవోదయం 2.0 ప్రధాన ఉద్దేశ్యం అని, ఆ దిశగా జిల్లాలో.. సమూలంగా నటుసారాను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ శాఖ అద్వర్యంలో... నాటుసారా నిర్మూలనా కార్యక్రమం “నవోదయం 2.0” పై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు తోకలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా.. నాటుసారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా.. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. వైఎస్ఆర్ జిల్లా చుట్టూ చాలా జిల్లాల సరిహద్దు ప్రాంతాలను కలిగి వుండడంతో... ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు మరింత సూక్ష్మ దృష్టిని సారించాలన్నారు. నవోదయం 2.0పై డివిజన్, గ్రామస్థాయి సమావేశాలను వచ్చే నెల రోజుల్లోపు నిర్వహించాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నాటుసారా వినియోగం వల్ల కలిగే.. ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలను వివరించాలని, నాటుసారా సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. రెండు నెలల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం అమలుపై అన్ని అనుబంధ శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఐడి లిక్కర్ (అక్రమ స్వేదన మద్యం) పీడిత గ్రామాల జాబితాను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించడం జరిగిందని, ఏ కేటగిరీలో 1 గ్రామం, బి కేటగిరిలో 8 గ్రామాలు, సి కేటగిరిలో 1 గ్రామాన్ని గుర్తించడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో నాటుసారాను నిర్మూలించి ప్రభుత్వ లక్ష్యం చేరుకునేలా పనిచేయాలన్నారు. గుర్తించిన 10 గ్రామాల్లోని 36 మంది ఐడి ఇక్కర్ తయారీ దారులను.. ఆ వృత్తి నుండి వారి కుటుంబాలను దూరం చేసి.. సమాజంలో గౌరవప్రదమైన ఉపాధి మార్గాలను వారికి కల్పించేలా ప్రభుత్వం కల్పించే సంబంధిత రాయితీలను, పథకాలను వారికి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే ఏడాది నాటికి జిల్లాను నాటుసారా రహితంగా మార్చే లక్ష్యంగా.. నాటుసారా నిర్మూలనపై క్షేత్రస్థాయిలో తనిఖీలు జరగాలని, సమావేశాలను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మకంగా ఉన్న గ్రామాల్లో నిర్వహించే సమావేశాలకు ఎస్హెచ్వోలు హాజరు కావాలన్నారు. గుర్తించిన ఏ, బీ, సీ కేటగిరీల గ్రామాలపై దృష్టి పెట్టాలని, జిల్లాను, రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరు పని చేయాలని ఆదేశించారు. గతంలో గతంలో నాటుసారా తయారు చేసే వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతంలో ఎక్కువగా నాటుసారా తయారీ జరిగే అవకాశాలు ఉన్నాయని.. ప్రస్తుతం మనకున్న నిఘా, ఎన్ఫోర్స్ మెంట్ టీములు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీలను ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో నాటుసారా నిర్మూలన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు పోలీసు అనుబంధ శాఖలు.. పారదర్శకంగా, కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి సరఫరా వంటి సమాచారం తెలిస్తే.. టోల్ ఫ్రీ నెం : 14405 కాల్ చేసి తెలియజేసి జిల్లాను నాటుసారా రహితంగా మార్చడంలో తమ వంతు భాగస్వాములు కావాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, జడ్పి సిఈఓ ఓబులమ్మ, ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్. రవికుమార్, డిఐ పిఆర్వో పి.వేణుగోపాల్ రెడ్డి, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, అటవీ, ఎక్సైజ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# బాబుకు స్వర్ణాంధ్ర 2047, జగన్‌కు ప్రతిపక్ష హోదా పిచ్చి

ప్రత్యేకహోదా పై మాట్లాడమే లేదు – ఏపిసిసి ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి

వేంపల్లె,మేజర్‌న్యూస్:ఏపి సిఎం చంద్రబాబుకు స్వర్ణాంధ్ర 2047 పిచ్చి ఉంటే, మాజీ సిఎం జగన్ కు ప్రతిపక్ష హోదాపై పిచ్చి ఉందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేకహోదా సంజీవిని లాంటిదని, దీనిపై ఇద్దరు మాట్లాడక పోవడం గమనార్హమన్నారు. చంద్రబాబు స్వర్ణాంధ్ర 2047 గురించి పదేపదే ప్రస్తావించడం హాస్యాస్పదమన్నారు. అలాగే ప్రజా సమస్యలు గాలికొదిలి ప్రతిపక్ష నాయకుని హోదా ఇవ్వాలని జగన్ పదేపదే అడగడం మూర్ఖత్వమన్నారు. ఏపికి ప్రత్యేక హోదా వస్తే కేంద్ర పన్నుల్లో రాయితీలు వస్తాయని, పెట్టుబడులు పెడతారన్నారు. పరిశ్రమల ద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలులో, విదేశీ ఆర్థిక సంస్థల సహకారంతో అమలయ్యే ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి ఆర్థిక వెసులుబాటు లభిస్తుందన్నారు. బాబు, జగన్ లు ప్రత్యేకహోదా కోసం పోరాడాలని తులసిరెడ్డి సూచించారు.



# ముసిరాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వాటర్ మోటార్ బహుకరించిన డా. కొప్పుల విజయ్ కుమార్

కడప మేజర్‌న్యూస్ : ముసిరాబాద్ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ “డా. కొప్పుల విజయ్ కుమార్” వాటర్ మోటార్ దానం చేశారు. నవభారత, వనితా భారత్ లయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 27 న ప్రపంచ ఎన్జిఓ డే సందర్భంగా డా. కొప్పుల విజయ్ కుమార్ ( న్యాయవాది ) బహూకరించిన నూతన వాటర్ మోటార్ ను ప్రముఖ సైకాలాజిస్ట్, హిప్నో థెరపిస్ట్ డా. హిప్నో పద్మా కమలాకర్, జి. క్రిష్ణవేణి, ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ సహకారంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాటర్ మోటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మానవత్వంతో డా. కొప్పుల విజయ్ కుమార్ చేసిన సహాయానికి హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్, సిబ్బంది అందరూ మోటార్ ఏర్పాటు చేసి, నీటి సమస్యలు లేకుండా




సమస్యలు పరిష్కారం చేసిన డా. కొప్పుల విజయ్ కుమార్ కు వీడియో కాల్ చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ హైదరాబాద్ సిటీ చైర్మన్ మారుపాక సతీష్, లయన్స్ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# జిల్లాలో త్రాగునీటి కొరత లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలి

నీటి వనరులను గుర్తించి శాశ్వత నీటి సరఫరా కు చర్యలు తీసుకోవాలి.

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




కడప, మేజర్‌న్యూస్ : జిల్లాలో త్రాగునీటి కొరత లేకుండా ప్రణాళిక బద్ధ చర్యలు చేపట్టాలని, గ్రామ, పట్టణ ప్రాంతాల్లో నీటి సమస్య రాకుండా నీటి వనరులను గుర్తించి శాశ్వత నీటి సరఫరా కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారుల ను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ నందు త్రాగునీటి పై ఇర్రిగేషన్, ఆర్ డబ్ల్యు ఎస్, మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి సమస్య రాకుండా ముందస్తుగా నే ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా జిల్లాలో నీటివనరులను గుర్తించి గ్రామ, పట్టణ ప్రాంతాల్లో నీటి కొరత లేకుండా, ప్రజలు ఇబ్బంది పడకుండా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. శాస్విత, దీర్ఘకాలికంగా నీటి సమస్య పరిష్కారానికి ఇర్రిగేషన్, ఆర్ డబ్ల్యు ఎస్, మున్సిపల్ అధికారులు సాంకేతిక పరగంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో ఎక్కడ కూడా నీటి సరఫరాకు ఇబ్బందులు ఉంటే వెంటనే బోర్లు, మోటార్లు, పైప్ మరమ్మతులు, తదితర మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నీటి సరఫరా సమయ వెళలను నిర్దేశించి నీటిని సరఫరా చేయాలని అన్నారు. ఆయా పనులకు సంబంధించి వెంటనే ప్రతిపాదనలు చేసి సాంకేతిక పరమైన ప్రణాళిక తో పనులు చేపట్టాలని అన్నారు. జిల్లాలో నీటి వనరులను గుర్తించి, అన్ని ప్రాజెక్టు లలో నీరు ఎంత నిల్వ ఉందని, వేసవిలో నీరు కొరత లేకుండా సరిపోయేందుకు చర్యలు చేపట్టాలని, ప్రజలు ఎక్కడ కూడా నీరు లేదని చెప్పారని అన్నారు. అలాగే నీటిని పొదుపుగా వాడుకునేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి పై ఇర్రిగేషన్, ఆర్ డబ్ల్యు ఎస్, మున్సిపల్ అధికారులు సమన్వయం తో పని చేసి జిల్లాలో నీటి ఎద్దడి రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఈ ఏడుకొండలు, ఇర్రిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లి మల్లయ్యకొండలో ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

– పరమశివుడిని దర్శించుకున్న పసుపులేటి చలపతి,డాక్టర్ ఎన్.సేతు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లి మండలం,వేంపల్లి పంచాయతీ,వేంపల్లి మల్లయ్యకొండపై శివరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా ముగిశాయి. ఈ మేరకు గురువారం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మదనపల్లి పట్టణంలోని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆయన కుమారుడు పసుపులేటిశశికుమార్,కోడలు లావణ్య, విజ య భారతిహైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతులు ఈ ఉత్సవాలకు హాజరయ్యారు. ముందుగా వీరికి ఆలయ కమిటీ సభ్యులు శాలువా, పూలమాలలతో ఘనస్వాగతం పలికారు.ఇందులో భాగంగా పరమశివుడి దర్శనభాగ్యం కల్పించి,తీర్థప్ర సాదాలు అంద జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో వేంపల్లి మల్ల య్యకొండ ప్రముఖ శైవక్షేత్రంగా విరాజిల్లుతోందన్నారు.మరీ ముఖ్యంగా శివరాత్రి వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకుం టారని,స్వామివారిదర్శనానికిభక్తులు అధిక సంఖ్యలో తరలివస్తుం టారన్నారు. మల్లయ్య కొం డకు



విచ్చేసినభక్తులకుఆలయ కమిటీ మెరుగైన వసతులు కల్పించిందనికితాబునిచ్చారు.భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికితమవంతు సహాయ, సహకారాలు అంద జేస్తామన్నారు.ఆపరమేశ్వరుడి కృపాకటా క్షాలతో ప్రజలు సంతోషంగా జీవించాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు